


PRAJA PRASHNA

# ప్రజాప్రశ్న

RNI : TELTEL/2021/80267

తెలుగు దినపత్రిక

సంపుటి: 5 సంచిక: 186, పేజీలు - 08




గురువారం, డిసెంబర్ 18, 2025 వెల: 5 రూ/.

హైదరాబాద్ | ప్రజల పక్షాన ప్రశ్నించే పత్రిక | HYDERABAD

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

**ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలన్న పవన్**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** కూటమి ప్రభుత్వ లక్ష్యాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు జిల్లా కలెక్టర్లు నిబద్ధతతో పనిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. గ్రామీణ, గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందని, ఈ దిశగా అధికారులు మరింత ఉత్సాహంగా పనిచేయాలని సూచించారు. సచివాలయంలో

2లో..

## ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు

# పార్టీ మారినట్లు ఆధారాల్లేవ్

### - బీఆర్ఎస్ పిటిషన్లు కొట్టేసిన స్పీకర్

- ఐదుగురు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు పిటిషన్ల కొట్టివేత
- పార్టీ మారినట్లు సరైన ఆధారాలు లేవన్న స్పీకర్ ప్రసాద్
- సాంకేతికంగా వారు ఇంకా బీఆర్ఎస్ సభ్యులేనని వెల్లడి
- దానం, కడియం పిటిషన్లపై కొనసాగుతున్న విచారణ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పార్టీ ఫిరాయించిన ఐదుగురు ఎమ్మెల్యేల విషయంలో సంచలన నిర్ణయం ప్రకటించారు. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు నిరూపితమైన ఆధారాలు లేవని స్పీకర్ ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీలో చేరారని అనర్హతా వేటు వేయాలని బీఆర్ఎస్ ఇచ్చిన పిటిషన్లను స్పీకర్ తిరస్కరించారు.

1. తెల్లం వెంకట్రావు
2. అరికెపూడి గాంధీ
3. బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
4. టి. ప్రకాశ్ గౌడ్
5. గూడెం మహిపాల్ రెడ్డి

ఈ ఐదుగురిపై అనర్హతా పిటిషన్లను తిరస్కరించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు 2024లో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

2లో..

## మస్కట్‌లో ప్రధాని మోదీకి

# సైనిక వందనంతో స్వాగతం

- ఒమన్ సుల్తాన్‌తో వాణిజ్యం, రక్షణ, ఇంధన రంగాలపై చర్చలు
- భారత్-ఒమన్ దౌత్య సంబంధాలకు 70 ఏళ్లు పూర్తి




న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో చివరి అంకానికి చేరుకున్నారు. పర్యటనలో భాగంగా బుధవారం ఆయన ఒమన్ రాజధాని మస్కట్‌లో అడుగుపెట్టారు. మస్కట్ విమానాశ్రయంలో ఒమన్ ఉప ప్రధాని (రక్షణ వ్యవహారాలు) సయ్యద్ షిహాబ్ బిన్ తారిఖ్ అల్ సయీద్ ఆయనకు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ప్రధాని మోదీకి సైనిక వందనంతో గౌరవ స్వాగతం లభించింది. భారత్, ఒమన్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత పటిష్టం చేసే లక్ష్యంతో ఈ పర్యటన సాగుతోంది. ఇరు దేశాల మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 70 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఈ పర్యటనకు ప్రత్యేక ప్రాధాన్యత ఏర్పడింది. పర్యటనలో భాగంగా ఒమన్ సుల్తాన్

2లో..

## బంగ్లాదేశ్‌లో భారత వీసా కేంద్రం

# మూసివేత

**భారత్‌కు వ్యతిరేకంగా వెల్లువెత్తిన నిరసనలు, బెదిరింపులు**




ఢాకా (ప్రశ్న న్యూస్) బంగ్లాదేశ్ రాజధాని ఢాకాలో ఉన్న భారత వీసా దరఖాస్తుల కేంద్రాన్ని (ఐవీఏసీ) భద్రతా కారణాల రీత్యా తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు భారత్ ప్రకటించింది. కొందరు బంగ్లాదేశ్ నేతలు చేస్తున్న రెచ్చగొట్టే వ్యాఖ్యలు, అసాంఘిక శక్తుల నుంచి వస్తున్న బెదిరింపుల నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు స్పష్టమవుతోంది. ఢాకాలోని జమునా ఫ్యూచర్ పార్క్‌లో ఉన్న వీసా కేంద్రాన్ని బుధవారం మధ్యాహ్నం 2 గంటల నుంచి మూసివేస్తున్నట్లు

2లో..

## విమర్శలు చేస్తే

# భయపడేది లేదు

### పీపీపీ పద్ధతిలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం



**అమరావతి (ప్రశ్న న్యూస్)** పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం చంద్రబాబు నాయుడు మరోసారి స్పష్టత ఇచ్చారు. పీపీపీ విధానంలోనే మెడికల్ కాలేజీల నిర్మాణం జరుగుతాయని అందులో ఎలాంటి సందేహం లేదు అని చెప్పుకొచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన సచివాలయంలో 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభమైంది. ఈ సదస్సును ఉద్దేశించి సీఎం చంద్రబాబు నాయుడు ప్రసంగించారు. 'పీపీపీ ద్వారా మెరుగ్గా సేవలు అందుతాయి. వైద్య కళాశాలలు ప్రైవేటు పరం చేసేశారని కొందరు మాట్లాడుతున్నారు. పీపీపీ పద్ధతిలో మెడికల్ కాలేజీలు నిర్మాణం చేపడుతున్నా, అవి ప్రభుత్వ కళాశాలల పేరుతోనే నడుస్తాయి. మెడికల్ కాలేజీల నిబంధనలు కూడా రాష్ట్ర ప్రభుత్వమే నిర్దేశిస్తుంది'అని సీఎం వివరణ ఇచ్చారు. 70 శాతం మందికి ఎన్టీఆర్ వైద్య సేవలు ఆయా కళాశాలల్లో అందుతాయి, సీట్లు కూడా పెరిగాయి అని సీఎం చంద్రబాబు నాయుడు స్పష్టతనిచ్చారు.

**విమర్శలు చేస్తే భయపడేది లేదు**

'రూ.500 కోట్లతో రుషికొండ ప్యాలెస్ నిర్మించి డబ్బులు వృధా చేశారు. ఆ డబ్బు ఉంటే రెండు మెడికల్ కాలేజీలను నిర్మించే వాళ్లం. రుషికొండ ప్యాలెస్ ఇప్పుడు ఓ వైట్ ఎలిఫెంట్‌గా మారింది'అని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. 'కేంద్ర ప్రభుత్వం కూడా పీపీపీ కింద ప్రాజెక్టులు చేపడుతోంది. విమర్శలు చేస్తే భయపడేది లేదు. వాస్తవాలన్నీ ప్రజలకు తెలియాలి. రోడ్లను పీపీపీ ద్వారానే నిర్మిస్తున్నారు. కానీ అది ప్రైవేటు వ్యక్తులది అయిపోతుందా..? గత ప్రభుత్వంలో చేసిన తప్పులు చాలా ఉన్నాయి. జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితిలో ఉండేవారు'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు. 'అత్యధిక వడ్డీలకు అప్పులు తెచ్చారు. 13–14 శాతంతో అప్పులు తీసుకువచ్చి సమస్య సృష్టించారు. అనాలోచిత ధోరణితో ఎస్టాబ్లిష్ మెంట్ వ్యయం భారీగా చేశారు. ఇప్పుడు అప్పులు రీ–షెడ్యూలు చేస్తున్నాం. స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక ప్రణాళికతో అప్పులను రీ–షెడ్యూలింగ్

2లో..

## గడిచిన మూడేళ్లలో 60% పెరిగిన సైబర్ నేరాలు

**- సైబర్ నేరాల్లో ముందు వరుసలో కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు**



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) దేశంలో సైబర్ నేరాలు ప్రమాదకర స్థాయిలో పెరిగిపోతున్నాయి. గడిచిన మూడేళ్లలో సైబర్ క్రైమ్ కేసులు ఏకంగా 60 శాతానికి పైగా పెరిగాయని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. 2021లో 52,974గా ఉన్న కేసుల సంఖ్య, 2023 నాటికి 86,420కి చేరినట్లు తెలిపింది. జాతీయ నేర గణాంకాల సంస్థ సమాచారం మేరకు ఈ వివరాలను కేంద్ర హోంశాఖ బుధవారం రాజ్యసభలో ప్రవేశపెట్టింది. ఈ గణాంకాలను కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పార్లమెంటుకు లిఖితపూర్వకంగా తెలిపారు. ఆర్థికపరమైన మోసాలే ఈ పెరుగుదలకు ప్రధాన కారణంగా ఉన్నాయని ఆయన వివరించారు. ఆన్‌లైన్ ఫ్రాడ్ కేసులు 2021లో 14,007 ఉండగా, 2023 నాటికి 39 శాతం పెరుగుదలతో 19,466కి చేరాయి. ఇక చీటింగ్ సంబంధిత సైబర్ నేరాలైతే ఏకంగా 150 శాతానికి పైగా పెరిగి 6,343 నుంచి 16,943కి ఎగబాకాయి. కంప్యూటర్ సంబంధిత నేరాలు కూడా 77.4 శాతం పెరిగాయని తెలిపారు.

రాష్ట్రాల వారీగా చూస్తే, సైబర్ నేరాలకు కర్ణాటక హాట్‌స్పాట్‌గా నిలిచింది. 2023లో అక్కడ అత్యధికంగా 21,889 కేసులు నమోదయ్యాయి. ఆ తర్వాతి స్థానంలో 18,236 కేసులతో

2లో..

## శీతాకాల విడిది కోసం

# హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

**- 5 రోజులపాటు ఆమె షెడ్యూల్**




**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్‌కు చేరుకున్నారు. బుధవారం మధ్యాహ్నం ప్రత్యేక విమానం ద్వారా రాష్ట్రపతి ముర్ము హకీంపేట ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. రాష్ట్రపతి ముర్ముకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రులు భట్టి విక్రమార్క, శ్రీధర్ బాబు, సీతక్క ఘనస్వాగతం పలికారు. ముర్ము అక్కడి నుండి నేరుగా సికింద్రాబాద్‌లోని బొల్లారంలో ఉన్న రాష్ట్రపతి నిలయానికి వెళ్లారు. ఈ విడిదిలో భాగంగా ఆమె మొత్తం ఐదు రోజుల పాటు ఇక్కడే బస చేస్తారు. రాష్ట్రపతి పర్యటనలో భాగంగా

2లో..

## కాంగ్రెస్‌కే పట్టం కట్టిన పల్లెలు

**- మూడో విడతలోనూ క్లీన్ స్వీప్**

- మూడో దశలో 4,158 స్థానాల్లో ఎన్నికలు
- 2,230కి పైగా గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ విజయం
- వెయ్యికి పైగా స్థానాల్లో బీఆర్ఎస్ గెలుపు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మూడో విడత పంచాయతీ ఎన్నికలు పూర్తయ్యాయి. చివరి దశలోనూ అధికార కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాల్లో విజయం సాధించింది. ఈ విడతలో భాగంగా 3,752 గ్రామ పంచాయతీలు, 28,410 వార్డులకు ఎన్నికలు జరిగాయి. సర్పంచ్ పదవి కోసం 12,652 మంది, అలాగే

2లో..

# నేర నియంత్రణలో బౌండరీలు చూడొద్దు

**'జీరో డిలే' పక్కాగా అమలు చేస్తామన్న సీపీ సజ్జనార్**

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్ సిటీ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ విషయంలో పోలీస్ స్టేషన్ల పరిధులు, కమిషనరేట్ల సరిహద్దులు అడ్డుకాకూడదని సీపీ వీసీ సజ్జనర్ అన్నారు. బాధితులకు తక్షణ న్యాయం అందించేందుకు, నేరం జరిగిన వెంటనే స్పందించేందుకు 'జీరో డిలే' విధానాన్ని క్షేత్రస్థాయిలో మరింత పకడ్బందీగా అమలు చేయాలన్నారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని తెలంగాణ ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్లో బుధవారం 3 కమిషనరేట్ల కీలక సమన్వయ సమావేశం జరిగింది. హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్ అధ్యక్షతన జరిగిన ఈ భేటీలో సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, రాచకొండ సీపీ సుధీర్‌బాబు

2లో..



# స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్, బీజేపీ మండిపాటు

- హైకోర్టుకు వెళ్లే యోచనలో బీఆర్ఎస్
- రాజ్యాంగ హత్యగా అభివర్ణించిన బీజేపీ చీఫ్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బీఆర్ఎస్ నుంచి ఫిరాయింపు ఎమ్మెల్యేల విషయంలో ఇచ్చిన తీర్పుపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీశ్ రావు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా వినిపిస్తున్న "సేవ్ ది కానిస్టిట్యూషన్" నినాదం, ఈ రోజు స్పీకర్ ఇచ్చిన తీర్పుతో పూర్తిగా బహిర్గతమైందని ఎద్దేవా చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం రాజ్యాంగ సంస్థలను కూడా దిగజార్చడం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లిందని, ఈరోజు స్పీకర్ నిర్ణయం ప్రజాస్వామ్య సూత్రాలను తీవ్రంగా దెబ్బతీసిందన్నారు. తీర్పు కాపీని చెక్ చేసిన తరువాత హైకోర్టును ఆశ్రయిస్తామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కె.సంజయ్ తెలిపారు. స్పీకర్ సమగ్ర విచారణ చేసి నిర్ణయం తీసుకోవాలి, కానీ తమ వాదన పట్టించుకోకుండా ఏకపక్షంగా తీర్పు ఇచ్చారని ఆరోపించారు. ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున వారు ప్రచారం చేశారంటే పార్టీ మారినట్లే కదా. కానీ రాజ్యాంగవిరుద్ధంగా స్పీకర్ వ్యవహరించారని పేర్కొన్నారు. తెల్లం వెంకట్రావు, అరికెపూడి గాంధీ, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, టి. ప్రకాశ్ గౌడ్,

2లో..

# నేర నియంత్రణలో బౌండరీలు చూడొద్దు

పాల్గొన్నారు. నగర భద్రత, ట్రాఫిక్ సమస్యలు, నేరస్థుల కదలికలపై వీరు చర్చించారు.

### నేరం చేసి మరో కమిషనరేట్ పరిధిలోకి

టెక్నాలజీ కొత్త పుంతలు తొక్కుతున్న తరుణంలో నేరస్తులు ఒక కమిషనరేట్ పరిధిలో నేరం చేసి, మరో కమిషనరేట్ పరిధిలోకి వెళ్తున్నారని ఉన్నతాధికారులు దృష్టికి అధికారులు తీసుకువచ్చారు. పరిధుల పేరుతో పోలీసులు కాలయాపన చేయడం వల్ల నేరస్తులు తప్పించుకునే అవకాశం ఉందన్నారు. కింది స్థాయి సిబ్బంది మధ్య కమ్యూనికేషన్ గ్యాప్ లేకుండా చూడాలని సీపీ సజ్జనార్ అన్నారు. నేరం ఎక్కడ జరిగినా, ఏ కమిషనరేట్ పరిధి చూడకుండా సమీపంలోని పోలీసులు వెంటనే స్పందించాలన్నారు. రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలపై 3 కమిషనరేట్ల పోలీసులు ఉమ్మడి నిఘా ఉంచాలని, ఇంటెలిజెన్స్ సమాచారాన్ని పరస్పరం పంచుకోవాలన్నారు. రౌడీ షీటర్లు, నేరస్తులు తరచూ తమ నివాసాలను మారుస్తున్నారని, వారి కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా పక్కా సమాచార మార్పిడి జరగాలని సూచించారు.

నేరాలతో పాటు నగరంలో ట్రాఫిక్ నిర్వహణపైనా సమావేశంలో చర్చించారు. 3 కమిషనరేట్ల పరిధిలో నిబంధనలను కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు.

### ఒకేలా హైదరాబాద్‌లోకి వాహనాల నో ఎంట్రీ అమలు

హైదరాబాద్ నగరంలోకి వచ్చే భారీ వాహనాల 'నో ఎంట్రీ' సమయాలను ఒకేలా అమలు చేయాలని, ముఖ్యంగా పీక్ అవర్స్‌లో ఈ వాహనాలు రోడ్లపైకి రాకుండా, నగరం వెలుపలే నిలువరించాలన్నారు. వీకెండ్స్ లో మందుబాబులు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి తప్పించుకోకుండా, 3 కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో ఉమ్మడి తనిఖీలు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వాహనదారుల పెండింగ్ చలానా వసూలు కోసం 3 కమిషనరేట్ల పరిధిలో ఏకకాలంలో 'స్పెషల్ డ్రైవ్'లు నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు. సరిహద్దు జంక్షన్ల వద్ద సిగ్నల్ టైమింగ్స్ విషయంలో 2 కమిషనరేట్ల ట్రాఫిక్ పోలీసులు రియల్ టైమ్ గా సమన్వయంతో పనిచేయాలని, దీనివల్ల వాహనాల రాకపోకలకు ఇబ్బంది ఉండదన్నారు. హైదరాబాద్ నగరంలోకి ప్రైవేట్ ట్రావెల్ బస్సుల వల్ల ట్రాఫిక్ సమస్యలు పెరుగుతున్నాయని, ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే దిశగా సమన్వయంతో అడుగులు వేయాలన్నారు. "నేరస్తులకు సరిహద్దులు లేనప్పుడు, పోలీసులకు కూడా ఉండకూడదు. బాధితులకు తక్షణ న్యాయం అందించే 'జీరో డిలే' విధానమే ముఖ్యం. 3 కమిషనరేట్లు వేరైనా మన లక్ష్యం 'సేఫ్ హైదరాబాద్' ఒక్కటే. సాంకేతికతను వినియోగించుకుంటూ 3 కమిషనరేట్ల పోలీసులు 'సింగిల్ ఫోర్స్'లా పనిచేస్తేనే నేరాలను పూర్తిగా అరికట్టగలం. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారు ఎక్కడున్నా వదిలే ప్రసక్తే లేదు" అని సీపీ సజ్జనార్ హెచ్చరించారు.

### 3 కమిషనరేట్లు సమన్వయం చేసుకోవాలి

సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి మాట్లాడుతూ హైదరాబాద్ శరవేగంగా విస్తరిస్తోందని, ముఖ్యంగా ఐటీ కారిడార్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ, నేరాల కట్టడికి 3 కమిషనరేట్ల సమన్వయం అత్యవసరమని అన్నారు. మోడ్రన్ టెక్నాలజీ, సీసీటీవీ నెట్‌వర్క్‌ను అనుసంధానించడం ద్వారా నేరస్తుల కదలికలను రియల్ టైమ్‌లో పసిగట్టవచ్చని అన్నారు.

### జాయింట్ టీమ్స్ ఏర్పాటు చేయాలి

రాచకొండ సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ హైదరాబాద్ సిటీలో నేరాల నియంత్రణకు జాయింట్ టీమ్స్ ని ఏర్పాటు చేసి 3 కమిషనరేట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచడంతో పాటు గంజాయి, డ్రగ్స్ వంటి వాటిని అరికట్టడంలోనూ సమాచార మార్పిడి కీలకమన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ సీపీ ఎం.శ్రీనివాసులు, జాయింట్ సీపీలు తఫ్సీర్ ఇక్బాల్, జోయల్ డెవిస్, గజరావు భూపాల్ తో పాటు 3 కమిషనరేట్ల డీసీపీలు పాల్గొన్నారు.

## గడిచిన మూడేళ్లలో 60% పెరిగిన సైబర్ నేరాలు

తెలంగాణ ఉంది. ఉత్తరప్రదేశ్‌లో 10,794 కేసులు నమోదైనట్లు మంత్రి వెల్లడించారు. కేరళలో సైబర్ కేసులు ఐదు రెట్లు పెరగడం గమనార్హం. అక్కడ 2021లో 626 కేసులు నమోదు కాగా, 2023లో 3,295కి చేరాయి. మహిళలు, చిన్నారులను లక్ష్యంగా చేసుకుని సైబర్ స్టాకింగ్, బెదిరింపులకు సంబంధించి గత ఏడాది 1,305 కేసులు నమోదైనట్లు తెలిపారు. సైబర్ మోసాలను అరికట్టేందుకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి కూడా బండి సంజయ్ వివరించారు. "సిటిజన్ ఫైనాన్షియల్ సైబర్ ఫ్రాడ్ రిపోర్టింగ్ అండ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్" ద్వారా 2021 నుంచి ఇప్పటివరకు రూ.7,130 కోట్లకు పైగా ప్రజల సొమ్మును కాపాడినట్లు చెప్పారు. సైబర్ నేరాలతో సంబంధం ఉన్న 11.14 లక్షల సిమ్ కార్డులు, 2.96 లక్షల ఐఎంఈఐ నంబర్లను బ్లాక్ చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## స్పీకర్ తీర్పుపై బీఆర్ఎస్, బీజేపీ మండిపాటు

గూడెం మహిపాల్ రెడ్డిపై దాఖలైన అనర్హత పిటిషన్లను స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బుధవారం కొట్టివేశారు.

### రాజ్యాంగ ఉల్లంఘనపై ఘాటు విమర్శలు

పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో భారత రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిన యాంటీ-డిఫెక్షన్ (ఫిరాయింపుల నిరోధక చట్టం) నియమాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని హరీశ్ రావు ఆరోపించారు. రాజ్యాంగబద్ధంగా నిర్ణయం తీసుకోవాల్సిన స్పీకర్ ప్రసాద్ కుమార్ వ్యవస్థను అధికార పార్టీకి అనుకూలంగా వాడుకోవడం రాజ్యాంగాన్ని కాలరాయడమేనని పేర్కొన్నారు. ఢిల్లీలో రాజ్యాంగ నైతికతపై గొప్ప ఉపన్యాసాలు ఇచ్చే నాయకులు, తెలంగాణలో మాత్రం అదే రాజ్యాంగాన్ని సిగ్గు లేకుండా ధిక్కరిస్తున్నారని, ఇదే కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీల నిజస్వరూపమని హరీష్ రావు విమర్శించారు. రాజ్యాంగాన్ని రక్షించడం అంటూ కాంగ్రెస్ పార్టీకి కేవలం మాటలకే పరిమితమైందని, ఆచరణలో మాత్రం రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్నారని హరీశ్ రావు ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని తెలంగాణ ప్రజలు స్పష్టంగా గమనిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి చెరగని మచ్చ, ఎంతో సిగ్గుచేటు అని వ్యాఖ్యానించారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించాల్సింది పోయి, రాజకీయ ప్రయోజనాల కోసం నిర్ణయాలు తీసుకోవడం దురదృష్టకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

### కాంగ్రెస్ నైతికతపై ప్రశ్నలు - బీజేపీ ఘాటు విమర్శలు

తెలంగాణలో పార్టీ ఫిరాయించిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంపై శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తీసుకున్న నిర్ణయంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా స్పందించారు. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం రాజ్యాంగ విరుద్ధమని, ఇది ముమ్మాటికీ "రాజ్యాంగ హత్య, ప్రజాస్వామ్య హత్య" అని ఆయన అభివర్ణించారు. రాజ్యాంగాన్ని కాపాడుతామని నిరంతరం ప్రగల్భాలు పలికే కాంగ్రెస్ పార్టీ, చివరకు రాజ్యాంగబద్ధమైన స్పీకర్ వ్యవస్థను కూడా ప్రభావితం చేసి తప్పుడు నిర్ణయం వచ్చేలా చేసిందని ఆరోపించారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తీసుకువచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అయినప్పటికీ, ఈరోజు అదే పార్టీ ఆ చట్టానికి కనీస గౌరవం ఇవ్వకుండా వ్యవహరిస్తోందని రాంచందర్ రావు మండిపడ్డారు. చేతుల్లో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని దేశమంతా పర్యటిస్తున్న రాహుల్ గాంధీ లాంటి నాయకులే, రాజ్యాంగ విలువలపై దాడి చేస్తున్నారని విమర్శించారు. స్పీకర్ పదవి అనేది స్వతంత్రంగా, పక్షపాతం లేకుండా పనిచేయాల్సిన అత్యున్నత పదవి అని, కానీ ప్రస్తుత నిర్ణయం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చగా మిగిలిపోతుందని పేర్కొన్నారు.

## స్వచ్ఛ రథం సత్ఫలితాలనిస్తోంది

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన జరిగిన 5వ కలెక్టర్ల సదస్సులో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ పర్యావరణ శాఖల మంత్రిగా ఆయన పలు కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ మాట్లాడుతూ, "గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టిన 'పల్లె పండుగ 1.0' పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడంపై కలెక్టర్లకు అభినందనలు. ఈ కార్యక్రమం కింద గ్రామాల్లో 4,000 కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు, రైతులకు అండగా 22,500 మినీ గోకులాలు, 15,000 నీటి తొట్టెలు, 1.2 లక్షల ఫామ్ పాండ్స్‌ను విజయవంతంగా నిర్మించాం" అని తెలిపారు. ఉపాధి హామీ పథకం (నరేగా) ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 41.12 లక్షల కుటుంబాలకు ఉపాధి కల్పించి, రూ.4,330 కోట్ల వేతనాలు చెల్లించామని, ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎంతో చేయూతనిచ్చిందని వివరించారు. మారుమూల గిరిజన గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించేందుకు చేపట్టిన 'అడవి తల్లి బాట' కార్యక్రమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అవసరమైన అటవీ అనుమతుల విషయంలో పార్వతీపురం మన్యం, అల్లూరి జిల్లాల కలెక్టర్లు అద్భుతమైన పనితీరు కనబరిచారని అభినందించారు. ముఖ్యంగా, పార్వతీపురం మన్యం జిల్లా కలెక్టర్ 100 శాతం అనుమతులు సాధించడంపై ప్రశంసలు కురిపించారు. పంచాయతీరాజ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చే 'రాష్ట్రీయ గ్రామ స్వరాజ్ అభియాన్' (ఆర్ జీఎస్ఏ)లో దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిలవడం గర్వకారణమన్నారు. గ్రామ పంచాయతీల ఆదాయ వనరులను పెంచేందుకు పన్నుల వసూళ్లను డిజిటలైజ్ చేయడంపై దృష్టి సారించాలని అధికారులను ఆదేశించారు. జూన్‌లో ఒక యూనిట్‌తో ప్రారంభమైన 'స్వచ్ఛ రథం' కార్యక్రమం నేడు 25 యూనిట్లకు చేరి సత్ఫలితాలనిస్తోందని తెలిపారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో పనిచేస్తూ, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించాలని కలెక్టర్లకు సూచించారు.

### ఆ ఐదుగురు ఎమ్మెల్యేలు
## పార్టీ మారినట్లు ఆధారాల్లేవ్

బీఆర్ఎస్ నాయకులు ఈ ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలంటూ స్పీకర్‌కు పిటిషన్లు దాఖలు చేశారు. ఫిరాయింపు నిరోధక చట్టం ప్రకారం, పార్టీ మారితే అనర్హత వేటు పడుతుంది. కానీ అధికారికంగా పార్టీ మారితే లేకపోతే పార్టీ విప్ ధిక్కరించాల్సి ఉంటుంది. ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని మర్యాదపూర్వకంగా సీఎంను కలిశామని చెబుతున్నారు. తమ కాంగ్రెస్ పార్టీ కండువాను ధరించలేదని చెబుతున్నారు. మిగిలినవారు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్ రెడ్డి, కాలే యాదయ్య, సంజయ్ కుమార్ ఉన్నారు. వీరిపై కూడా విచారణలు జరిగాయి. వీరిలో కడియం శ్రీహరి, దానం నాగేందర్ ఇంకా స్పీకర్ కు నిర్ణయం చెప్పలేదు. మిగతా ముగ్గురి విచారణ పూర్తయింది. వారి పై నిర్ణయం కూడా త్వరలో ప్రకటించే అవకాశం ఉంది.గతంలో స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడంతో స్పీకర్ జాప్యం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. జులై 2025లో సుప్రీంకోర్టు 3 నెలల్లోగా నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. అక్టోబర్ 31, 2025 గడువు ముగిసినా నిర్ణయం తీసుకోకపోవడంతో 17న సుప్రీంకోర్టు "గ్రాస్ కంటెంప్ట్" అంటూ హెచ్చరించి, 4 వారాల్లో అంటే డిసెంబర్ 18లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ ఒత్తిడి కారణంగా స్పీకర్ విచారణలు వేగవంతం చేసి, ఐదుగురిపై తొలి దశ తీర్పు ఇచ్చారు. ఈ ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లుగా ఆధారాలు ఉన్నాయని బీఆర్ఎస్ లాయర్లు స్పీకర్ ఎదుట వాదించారు. కాంగ్రెస్ సమావేశాలకు హాజరై, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొని, ప్రసంగాలు చేశారు. వీడియోలు, ఫోటోలు, ప్రకటనలు ఆధారాలుగా సమర్పించారు. ఇది స్వచ్ఛందంగా పార్టీ సభ్యత్వం వదులుకున్నట్లఅని వారన్నారు. అయితే పార్టీలో అధికారికంగా చేరలేదు. సీఎం రేవంత్ రెడ్డితో భేటీలు కేవలం నియోజకవర్గ అభివృద్ధి కోసమే. పార్టీ మారినట్లు స్పష్టమైన ఆధారాలు లేవన్నారు. వీరి వాదనకే స్పీకర్ మొగ్గు చూపారు. అయితే స్పీకర్ నిర్ణయంపై భారత రాష్ట్ర సమితి న్యాయపోరాటం చేసే అవకాశం ఉంది. మగిలిన వారిపై నిర్ణయం ప్రకటించే వరకూ ఎదురు చూస్తారా.. లేదా వెంటనే వెళ్తారా అన్నది బీఆర్ఎస్ సహైకమాండ్ నిర్ణయం తీసుకోనుంది.

### మస్కట్‌లో ప్రధాని మోదీకి
## సైనిక వందనంతో స్వాగతం

హైతామ్ బిన్ తారిఖ్‌తో ప్రధాని మోదీ విస్తృత స్థాయి చర్చలు జరపనున్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఇంధన సహకారం, రక్షణ, భద్రత, సాంకేతికత వంటి కీలక అంశాలపై ఇరువురు నేతలు సమీక్షించనున్నారు. 2018 తర్వాత ప్రధాని మోదీ ఒమన్‌లో పర్యటించడం ఇది రెండోసారి. గతేడాది డిసెంబర్‌లో ఒమన్ సుల్తాన్ భారత్‌లో పర్యటించారు. శతాబ్దాల నాటి సముద్ర వాణిజ్యం, ప్రజల మధ్య సంబంధాలతో ఇరు దేశాల బంధం బలపడిందని విదేశాంగ శాఖ కార్యదర్శి అరుణ్ కుమార్ ఛటర్జీ తెలిపారు.

ఈ పర్యటనలో ప్రధాని మోదీ ఇరు దేశాల వ్యాపార ప్రముఖులతో సమావేశమవుతారు. అలాగే, ఒమన్‌లో స్థిరపడిన భారత ప్రవాస సంఘంతో కూడా భేటీ కానున్నారు. ఒమన్ పర్యటనకు ముందు ప్రధాని మోదీ ఇథియోపియాలో రెండు రోజుల పాటు పర్యటించారు. ఇథియోపియా ప్రధాని అబే అహ్మద్ అలీ.. స్వయంగా కారు నడుపుతూ మోదీని విమానాశ్రయానికి తీసుకెళ్లి వీడ్కోలు పలకడం విశేషం. ఆ దేశ అత్యున్నత పౌర పురస్కారం 'గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా'ను కూడా మోదీ అందుకున్నారు.

## బంగ్లాదేశ్‌లో భారత వీసా కేంద్రం మూసివేత

ఐవీఏసీ ఒక ప్రకటనలో తెలిపింది. ఇప్పటికే బుధవారం కోసం షెడ్యూల్ అయిన దరఖాస్తులను మరో తేదీకి మార్చనున్నట్లు వెల్లడించింది. ఇదే సమయంలో, భారత విదేశాంగ శాఖ బంగ్లాదేశ్ హైకమిషనర్ ముహమ్మద్ రియాజ్ హమీదుల్లాకు సమన్లు జారీ చేసింది. ఢాకాలోని భారత హైకమిషన్ వద్ద ఉద్రిక్తతలు సృష్టించేందుకు కొన్ని తీవ్రవాద శక్తులు కుట్ర చేస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. తమ దౌత్య సిబ్బంది, కార్యాలయాలకు భద్రత కల్పించడం బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేసింది.

మరోవైపు, ఢాకాలో నిరసనకారులు భారత హైకమిషన్ వైపు భారీ మార్చ్ నిర్వహించారు. భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ముందుకు సాగారు. మాజీ ప్రధాని షేక్ హసీనాతో పాటు దేశం విడిచి వెళ్లిన వారిని అప్పగించాలని డిమాండ్ చేశారు. అయితే పోలీసులు వారిని మధ్యలోనే అడ్డుకున్నారు. బంగ్లాదేశ్‌లో కొన్ని శక్తులు భారత్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని విదేశాంగ శాఖ పేర్కొంది. బంగ్లాదేశ్ ప్రజలతో భారత్‌కు చారిత్రక స్నేహ సంబంధాలు ఉన్నాయని, వాటిని మరింత బలోపేతం చేసుకోవడానికే ప్రాధాన్యత ఇస్తామని తెలిపింది.

### శీతాకాల విడిది కోసం
## హైదరాబాద్‌కు రాష్ట్రపతి ముర్ము

అల్వాల్, బొల్లారం ప్రాంతాల్లో భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు.

### రాష్ట్రపతి ముర్ము పర్యటనలోని కార్యక్రమాలు

రాష్ట్రపతి తన 5 రోజుల పర్యటనలో పలు కీలక కార్యక్రమాల్లో పాల్గొంటారు. డిసెంబర్ 19న రాష్ట్రపతి ముర్ము రామోజీ ఫిల్మ్‌సిటీని సందర్శించనున్నారు. అక్కడ జరగనున్న ఆలిండియా పబ్లిక్ సర్వీస్ కమిషనర్ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించనున్నారు. అనంతరం డిసెంబర్ 20వ తేదీన గచ్చిబౌలిలోని బ్రహ్మకుమారీస్ శాంతి సరోవర్ సంస్థ నిర్వహించే సదస్సులో పాల్గొంటారు. డిసెంబర్ 21న రాష్ట్రపతి నిలయంలో సాధారణ పౌరులతో ఆమె భేటీ, తరువాత ఎట్ హోం కార్యక్రమంలో పాల్గొనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది పర్యటనను పురస్కరించుకుని ఈ నెల 22వ తేదీ వరకు అల్వాల్, గచ్చిబౌలి పరిధిలో డ్రోన్లు, పారా గ్లైడర్లు, మైక్రోలైట్ ఎయిర్‌క్రాఫ్ట్‌ల ఎగురవేయడంపై పోలీసులు నిషేధం విధించారు. అదేరోజు సాయంత్రం ప్రత్యేకవిమానంలో ఆమె ఢిల్లీకి బయలుదేరనున్నారు.

## కాంగ్రెస్‌కే పట్టం కట్టిన పల్లెలు

వార్డు మెంబర్లుగా 75,725 మంది పోటీలో నిలిచారు. రాష్ట్రవ్యాప్తంగా మూడో విడతలో భాగంగా 80.78శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. మూడో విడతలో 3,752 గ్రామ పంచాయతీలకు గాను ఇప్పటివరకు కాంగ్రెస్ మద్దతుదారులు 1,502 స్థానాల్లో గెలుపొందారు. అలాగే బీఆర్ఎస్ 866, బీజేపీ 163, ఇతరులు 325 చోట్ల విజయం సాధించారు. ఇక 26 జిల్లాల్లో కాంగ్రెస్ ఆధిక్యంలో ఉంది. ఆదిలాబాద్, సిద్ధిపేట, సిరిసిల్ల, ఆసిఫాబాద్, గద్వాల జిల్లాల్లో బీఆర్ఎస్ ముందంజలో ఉంది. అటు జనగామ, యాదాద్రి, మెదక్, కరీంనగర్ జిల్లాల్లో కాంగ్రెస్- బీఆర్ఎస్ మధ్య హోరాహోరీ నెలకొంది. ఇక రాష్ట్రవ్యాప్తంగా మూడో విడత పంచాయతీ ఎన్నికల్లో 80.78 శాతం పోలింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇక డిసెంబర్ 11న జరిగిన మొదటి దశ పంచాయతీ ఎన్నికల్లో 84.28 శాతం నమోదు కాగా డిసెంబర్ 14న జరిగిన రెండో దశ పంచాయతీ ఎన్నికల్లో అత్యధికంగా 85.86 శాతం పోలింగ్ నమోదైంది. తొలిదశలో 4,227 స్థానాలకు ఏకగ్రీవాలతో కలిపి కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులు 2,331 స్థానాల్లో విజయం సాధించారు. అలాగే బీఆర్ ఎస్ 1,168 స్థానాల్లో గెలుపొందింది. అలాగే బీజేపీ 189 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఇతరులు 539 స్థానాల్లో గెలుపొందారు. అలాగే రెండో దశలో 4325 స్థానాలకు గాను కాంగ్రెస్ పార్టీ 2245 స్థానాల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ ఎస్ 1,188 స్థానాల్లో గెలుపొందింది. బీజేపీ 268 స్థానాల్లో విజయం సాధించింది. ఇక ఇతరులు 624 స్థానాల్లో విజయం సాధించారు.ఇక మూడో విడతలో మొత్తం 4,107 స్థానాలకు గాను ఇప్పటివరకూ కాంగ్రెస్ 2230 స్థానాల్లో విజయం సాధించింది. అలాగే బీఆర్ఎస్ 1151 స్థానాల్లో గెలుపొందింది. ఇక బీజేపీ 240 స్థానాల్లో విజయం సాధించింది. ఇతరులు 487 స్థానాల్లో గెలుపొందారు. ఇక మొత్తం గ్రామ పంచాయితీలు 12,727 ల్లో ఇప్పటివరకు వెలువడిన 12,660 స్థానాలకు గాను.. కాంగ్రెస్ పార్టీ 6,806 స్థానాలు, బీఆర్ఎస్ 3,506 స్థానాలు, బీజేపీ 697 స్థానాలు, ఇతరులు 1650 స్థానాల్లో విజయం సాధించారు. ఇక రాష్ట్రంలో నూతనంగా గెలిచిన సర్పంచ్ లు డిసెంబర్ 22న ప్రమాణస్వీకారం చేయనున్నారు. ముందుగా డిసెంబర్ 20 అనుకున్నారు. కానీ పలు కారణాల వల్ల ఆ తేదీని రద్దు చేశారు. దాంతో డిసెంబర్ 22ను అపాయింటెడ్ తేదీగా ఖరారు చేసింది పంచాయతీ రాజ్ శాఖ.

## విమర్శలు చేస్తే భయపడేది లేదు

చేస్తున్నాం'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలిపారు.

### ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిస్థాయి విశ్వసనీయత వచ్చింది

'జిల్లాలు అనుసరించే బెస్ట్ ప్రాక్టీసెస్ ఇతర ప్రాంతాల్లోనూ అమలు చేయాల్సిన అవసరం ఉంది. లక్ష్యాలకు అనుగుణంగా అమలు చేస్తే 15 శాతం వృద్ధి రేటు సాధన కష్టం కాదు. నీటి భద్రత, ఉద్యోగాల కల్పన, అగ్రిటెక్ లాంటి అంశాల ద్వారా ఈ వృద్ధిని సాధిద్దాం'అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. 'మన ప్రభుత్వానికి వారసత్వంగా 70 శాతం మేర ధ్వంసమైన రోడ్లు వచ్చాయి. నీటి సమస్యలు, మద్దతు ధరలు లేకపోవటం, భూ వివాదాలు, విద్యుత్ బిల్లులు ఎక్కువ రావటం లాంటి సమస్యలు కూడా గత ప్రభుత్వం నుంచి వారసత్వంగా పెద్ద ఎత్తున వచ్చాయి. ఇప్పుడు మనం నీటి భద్రత తెచ్చాం, రైతులకు మెరుగైన ధరలు దక్కేలా చూస్తున్నాం. విద్యుత్ ఛార్జీలు పెంచకపోగా తగ్గించాం. ప్రభుత్వంపై ప్రజలకు పూర్తిస్థాయి విశ్వసనీయత వచ్చింది. దీనిని కాపాడుకోవాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.

### కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లు

'ప్రజల నుంచి వచ్చిన గ్రీవెన్సులను కూడా వేగంగా పరిష్కరించి పారదర్శకంగా ఆన్ లైన్‌లో ఉంచండి. లిటిగేషన్లపై ప్రజల్లో చైతన్యం పెంచి వాటిని పరిష్కరించుకునేలా అవగాహన పెంచుదాం. చేసిన పనిని సామాజిక మాధ్యమాల్లో చెప్పుకునేలా చర్యలు ఉండాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. 'కలెక్టర్లు ప్రభుత్వానికి అంబాసిడర్లు. ప్రభుత్వంపై సానుకూలత రావాలంటే అధికారులదే కీలకపాత్ర. పొలిటికల్ గవర్నెన్సు అనేది కీలకం కలెక్టర్లు తమ ప్రతిభ ద్వారా కూటమి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలి. ప్రతీ నిమిషం నన్ను నేను బెటర్ గా తీర్చిద్దుకునేలా సెల్ఫ్ అసెస్మెంట్ చేసుకుంటున్నాను'అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పుకొచ్చారు.

### స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు అనేది చాలా ముఖ్యం

'దేశంలోని అన్ని రాష్ట్రాలు ఏపీ గురించే చర్చించుకోవాలి. స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్స్, గ్రీన్ హైడ్రోజన్ సిటీల ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. ప్రీవెంటివ్, క్యురెటివ్, కాస్ట్ ఎఫెక్టివ్ మేనేజ్మెంట్ ద్వారా వైద్యారోగ్యాన్ని ప్రజలకు అందించాలి'అని సీఎం చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం చేశారు. 'ప్రజల్లో సంతృప్తిని పెంచేలా పౌరసేవలను అందించాలని కలెక్టర్లను కోరుతున్నాను. ఇళ్లు లేని పేదలు, రైతులు, మహిళలు, పిల్లలు, యువత ఇలా అన్ని వర్గాలకు మంచి చేయడం ద్వారా ప్రజల్లో సానుకూలత వస్తుంది. కొన్ని అంశాల్లో ప్రజాప్రతినిధుల సేవలను కూడా వినియోగించుకోవాలి. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు అనేది చాలా ముఖ్యం'అని సీఎం చంద్రబాబు నాయుడు తెలియజేశారు.

### కెనడా పౌరసత్వ నిబంధనల్లో
## కీలక మార్పులు

పౌరసత్వానికి సంబంధించి కెనడా ప్రభుత్వం నిబంధనల్లో కీలక మార్పులు చేసింది. కెనడా బయట జన్మించిన కెనడియన్ల పిల్లలకు పౌరసత్వం అందించేందుకు వీలు కల్పించింది. అయితే...తల్లిదండ్రులు కచ్చితంగా మూడేళ్లు కెనడాలో ఉండాలన్న నిబంధన విధించింది. ఈ పౌరసత్వ చట్టంలో తీసుకొచ్చిన మార్పులు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ సంస్కరణతో అనేకమంది భారతీయులకూ ప్రయోజనం చేకూరనుందని తెలుస్తోంది. "2025 డిసెంబరు 15వ తేదీకి ముందు జన్మించిన లేదా పాత నియమాల వల్ల పౌరసత్వం లభించని పౌరులు కెనడియన్లుగా గుర్తింపునకు నోచుకుంటారు. వీరు పౌరసత్వ రుజువు కోసం దరఖాస్తు చేసుకోవచ్చు" అని ఇమిగ్రేషన్, రిఫ్యూజీ, సిటిజెన్‌షిప్ కెనడా (ఐఆర్‌సీసీ) వెల్లడించింది. డిసెంబరు 15 తర్వాత జన్మించిన పిల్లల విషయానికొస్తే.. వారి తల్లిదండ్రులు కనీసం మూడు సంవత్సరాలు కెనడాలోనే ఉన్నట్లు నిరూపించుకోవాలని తెలిపింది. తాజా మార్పు వల్ల ఎంతోమంది పౌరులకు ప్రయోజనం చేకూరనున్నట్లు అంచనా. కెనడాలో 2009 నుంచి ఇటీవలి వరకు అమల్లో ఉన్న మొదటి తరం పరిమితి ప్రకారం.. కెనడా వెలుపల జన్మించిన లేదా దత్తత తీసుకున్న పిల్లల తల్లిదండ్రుల్లో కనీసం ఒకరైనా కెనడాలో పుట్టడమో, కన్నుమూయడమో జరిగి ఉండాలి. దీని కారణంగా చాలామంది పౌరసత్వాన్ని కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. 2023లో ఆంటారియో న్యాయస్థానం ఈ నిబంధన రాజ్యాంగ విరుద్ధమని తీర్పు చెప్పింది. దీనిపై ప్రభుత్వం కూడా అంగీకరించి అప్పీలుకు వెళ్లలేదు. అనంతరం బిల్ సీ-3 పేరుతో కెనడా పౌరసత్వ నిబంధనల్లో మార్పులు చేసింది.

## బీబీసీపై ట్రంప్ 10 బిలియన్ డాలర్ల దావా

బ్రిటిష్ బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్(బీబీసీ) సంస్థపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 10 బిలియన్ డాలర్ల(రూ.90వేల కోట్లు) పరువునష్టం దావావేశారు. అమెరికాలోని క్యాపిటల్ హిల్‌పై దాడి సందర్భంగా 2021లో తాను చేసిన వ్యాఖ్యలను తప్పు అర్థం వచ్చేలా ప్రసారం చేశారంటూ ఫ్లోరిడా కోర్టులో 33 పేజీల దావా వేశారు. శాంతియుత నిరసనలకు పిలుపునిచ్చిన తన ప్రసంగాన్ని బీబీసీ రెండుచోట్ల సవరించి ఉద్వేగభరితంగా మార్చిందని ట్రంప్ ఆరోపించారు. తన పరువుకు నష్టం కలిగించడంతో పాటు ఫ్లోరిడా చట్టాలను ఉల్లంఘించి అన్యాయమైన వ్యాపార విధానాలు పాటిస్తోందని అందులో వాదించారు. ఈ రెండు ఆరోపణలపై ఒక్కొక్కదానికి 5 బిలియన్ డాలర్ల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండు చేశారు. 'తప్పుడు, మోసపూరిత, పరువునష్టం కలిగించే, రెచ్చగొట్టే, దురుద్దేశపూరితమైన చర్యలు'గా బీబీసీ పనోరమ డాక్యుమెంటరీని అభివర్ణించారు. 2024 అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో తనపై బురద జల్లాలనే ఉద్దేశంతోనే దీనిని ప్రసారం చేశారని ఆరోపించారు. కాగా...ఈ అంశంలో ఇప్పటికే బీబీసీకి ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ టిమ్ డేవీ, న్యూస్ చీఫ్ టర్నెస్ డెబోరా రాజీనామా చేశారు. గతనెలలో బీబీసీ ట్రంప్‌నకు క్షమాపణలు తెలియజేసింది. కానీ పరువునష్టం కలిగేలా వ్యవహరించలేదని పరిహారం డిమాండును తోసిపుచ్చింది. తాజా పరువునష్టం దావాపై స్పందించిన బీబీసీ ప్రతినిధి..ఈ కేసుపై పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు.

## ఇరాన్ చర్యలకు మద్దతిస్తాం

అంతర్జాతీయ అణు ఇంధన సంస్థ (ఐఏఈఏ), పశ్చిమ దేశాలతో సంక్షోభాన్ని పరిష్కరించడానికి ఇరాన్ చేపడుతున్న చర్యలకు మద్దతు ఇస్తామని రష్యా సోమవారం ప్రకటించింది. సోమవారం ఇరాన్ మీడియా సంస్థలతో రష్యా విదేశాంగమంత్రి సెర్గీలావ్‌రోవ్ మాట్లాడారు. ఐఏఈఏ ,సాధారణంగా పశ్చిమదేశాలతో దాని సంబందాలతో సహా సంక్షోభం నుంచి బయటపడేందుకు ఇరాన్ చేపడుతున్న చర్యలకు తాము మద్దతు తెలిపేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అంతర్జాతీయ చట్టాన్ని బలహీనపరచడమే కాకుండా, ఇరాన్ అణు ఒప్పందం కూడా రాజీ పడిందని ఆయన పేర్కొన్నారు. ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి (యూఎన్ఎస్‌సీ) ప్రకారం అన్ని పక్షాలు దీనిని అమలు పరచడానికి బాధ్యత వహిస్తాయని అన్నారు. రష్యా ఇరాన్‌తో ప్రస్తుత పరిస్థితిపై అధ్యక్ష స్థాయితో సహా వివిధ స్థాయిల్లో చర్చలు జరిపిందని అన్నారు. పరిస్థితిని ఎలా పరిష్కరించాలో, ఐఏఈఏ, పాశ్చాత్య దేశాలతో సంబంధాలను ఎలా పునరుద్ధ రించాలో వారు అభిప్రాయాలను పంచుకున్నారని అన్నారు. తుది నిర్ణయం ఇరాన్ ప్రభుత్వంపై ఆధారపడి ఉంటుందని అన్నారు. రష్యా, ఇరాన్ ద్వైపాక్షిక వాణిజ్యాన్ని విస్తరించేందుకు తగిన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని, ఈ ప్రక్రియను అన్ని విధాలా ప్రోత్సహించాలని ఆయన స్పష్టం చేశారు.

## ఎయిర్‌పోర్టు సమీపంలోనే కుప్పకూలిన విమానం

మెక్సికోలో పెను విషాదం చోటుచేసుకుంది. మెక్సికో సిటీకి పశ్చిమాన 50 కిలోమీటర్ల దూరంలో.. టోలుకా ఎయిర్‌పోర్టు సమీపంలోని శాన్ మాటియో అటెంకో అనే ఇండస్ట్రియల్ కారిడార్‌లో ఒక చిన్న ప్రైవేట్ విమానం అత్యవసర ల్యాండింగ్‌కు ప్రయత్నిస్తూ కూలిపోయింది. మెక్సికో పసిఫిక్ తీరంలోని అకాపుల్కో నుంచి బయలుదేరిన ఈ మినీ ప్రైవేటు జెట్.. ప్రమాదంలో ఇద్దరు సిబ్బంది, 8 మంది ప్రయాణికులు సహా మొత్తం 10 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడు మృతదేహాలను వెలికితీశారు.ఫుట్‌బాల్ గ్రౌండ్ సమీపంలో దిగేందుకు ఈ ఆ విమానం ప్రయత్నిస్తుండగా.. ఒక బిల్డింగ్ పైకప్పును ఢీకొట్టడంతో కుప్పకూలిపోయింది. దీంతో భారీ అగ్ని ప్రమాదం జరిగినట్లు సంబంధిత వర్గాలు వెల్లడించాయి. మంగళవారం రోజున మెక్సికోలోని టోలుకా విమానాశ్రయానికి దాదాపు 5 కిలోమీటర్ల దూరంలో ఉన్న శాన్ మాటియో అటెంకో పారిశ్రామిక ప్రాంతంలో ఈ విమాన ప్రమాదం జరిగినట్లు మెక్సికో స్టేట్ సివిల్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ అడ్రియన్ హెర్నాండెజ్ తెలిపారు. అకాపుల్కో నుంచి బయలుదేరిన ఈ ప్రైవేట్ జెట్.. ఎమర్జెన్సీ ల్యాండింగ్‌కు ప్రయత్నించగా.. కుప్పకూలినట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు

# రామ్మోహన్ రావును ఛీ కొట్టి, జూపల్లిని ఓడించిన కోడేరు జనం..!

- ఈ సర్పంచ్ ఓటమి ముమ్మాటికి జూపల్లిదే..? చలపతి రావ్ ది కాదు...! - చలపతి రావ్ పై ప్రజల్లో ఉన్నది వ్యతిరేఖత కాదు...? సానుభూతి...!
- రామ్మోహన్ రావ్ ను కోడేరుకు రానిస్తే కృష్ణా రావ్ కు సైతం ఇదే పరిస్థితి...! - పోలీసు కేసులు, బెదిరింపులకు జూపల్లికి ఇది మూల్యం...!
- పోలీస్ పహారా ను నమ్ముకున్న జూపల్లి, రామ్మోహన్ రావ్...! - కొల్లాపూర్ లో జూపల్లిని గెలిపించిందే మారాడని...!
- మంత్రి పదవి అండతో జనాన్ని ఇబ్బంది పెడతారని కాదు...! - జనం అండ ఉన్నోడు జనం నాయకుడవుతాడు...!
- దొంగలను, దుర్మార్గులను పోలీసు కేసులు నమ్ముకున్నోడు నట్టేట మునుగుతాడు...! - కోడేరు, పెద్దకొత్త పల్లి తీర్పులు దీనికి ఉదాహరణ...!
- ఇకనైనా ప్రజలతో మమేకం అవ్వండి.. - రామ్మోహన్ రావ్ ను ఆల్టర్ చేస్తేనే జూపల్లి కి విలువ...!?
- మొదటే చెప్పిన ఐ ఎన్ టి యు సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం...! 9441739988






ఐ ఎన్ టి యు సి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మురహరి బుద్ధారం...! 9441739988

(ప్రశ్న న్యూస్) డిసెంబర్ 16,2025: కొల్లాపూర్ నియోజకవర్గం లోనీ కోడేరు లో జరిగిన ఈ సర్పంచ్ ఎన్నికల హోరు, జోరు వచ్చిన ఫలితాలు, జూపల్లి కి ఎదురైన పరిస్థితులు కొల్లాపూర్ నియోజకవర్గంలో ఒక్కసారిగా వాడి, వేడిని రగిలించాయి. ఎంతో మంది విద్యావంతులకు , మేధావులకు, ఉద్యోగులకు, అత్యంత సన్నిహితుడైన, ఉత్తముడైన చలపతి రావ్ ఓటమిని చవి చూడటం ఒకింత చాలా బాధాకరమైన అంశం అయినప్పటికీ కేవలం రామ్మోహన్ రావ్ పై ఉన్న వ్యతిరేకత ఈ తీర్పును ఇచ్చింది. ఇది చలపతి రావ్ ఓటమి కాదు.. నేరుగా జూపల్లి ఓటమిగా ప్రజలు, మేధావులు చర్చించుకోవడం విశేషం. అంటే రామ్మోహన్ రావ్ ను కోడేరు మండల, గ్రామ ప్రజలు ఎంత వ్యతిరేకిస్తున్నారో ఇప్పటికైనా అర్థం కావాలి. జూపల్లి భవిష్యత్తు రాజకీయాలు ఈ సందర్భంగా నైనా మారకపోతే, ఇలాగే మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తే రానున్న అన్ని ఎన్నికల్లో ఇవే ఫలితాలు పునరావృతం అవుతాయని ప్రజలు ముక్కుసూటిగా సమాధానం చెబుతున్నారు. గత 2018ఎన్నికల్లో సైతం ఇదే జూపల్లి ఓటమికి ముఖ్య కారణంగా చూపారు. మళ్ళీ ఎవరితో సంబంధం లేకుండా జూపల్లి ప్రజలతో నేరుగా కలిసి పోవటంతో ఈ 2023 గెలుపు ఒక కారణం అయ్యింది, ఇక బి ఆర్ ఎస్ పోలీసులను అడ్డం పెట్టుకొని చేసిన అరాచకాలు, తప్పుడు కేసులు, బెదిరింపులు, కబ్జాలు, దౌర్జన్యాలు అన్నింటిని కలిసి రాష్ట్ర వ్యాప్తంగా గడీల పాలనను తరిమి కొట్టాయి. అయినప్పటికీ జూపల్లి కి గెలుపును ప్రసాదించిన నియోజకవర్గ ప్రజలపై మళ్ళీ అదే కొల్లాపూర్ గడీల పాలన కొనసాగించే వైపు మొగ్గు చూపటంతో ప్రజలు భరించలేక పోతున్నారు అనేది నమ్మదగిన వాస్తవ సత్యం. దానికి అతిపెద్ద తార్కాణమే ఈ సర్పంచ్ ల ఓటమి. కావున ప్రజలు ఆశించిన పాలన కాకుండా ఇలాగే కొనసాగితే రానున్న ఎన్నికల్లో మూల్యం భారీగా తప్పదు అంటున్నారు ప్రజలు. ఇక దొంగలను తప్పుదారి పట్టించేవాళ్లతో జూపల్లి చట్టపట్టాలు సైతం మరింత చెడు ప్రభావం చూపుతున్నాయి. మంత్రిని అన్న అహం ఆవహిస్తే మేము ప్రజలం మా ఓటు తో గెలిచి మాపై నీ పెత్తనం ఎందన్న అహం ప్రజలకు సైతం అవహిస్తే 2018 ఫలితాలు పునరావృతం అవ్వటం తధ్యం అంటున్నారు కార్మికులు, ప్రజలు. ఇక మార్పులు చేర్పులు జూపల్లి వంతు, ఫలితాలు ఇవ్వటం ప్రజల వంతు.. ఇదే మీ డాక్టర్ మురహరి బుద్ధారం

# మూడో విడత పోలింగ్...

## 61. 77 శాతం నమోదు

వనపర్తి, : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలోని అడ్డాకుల మండలంలో 16 గ్రామ పంచాయతీలకు బుధవారం సర్పంచ్ ఎన్నికలు జరిగాయి. ఉదయం ప్రారంభమైన పోలింగ్‌లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 11:00 గంటల సమయానికే 61.77 శాతం పోలింగ్ నమోదైనట్లు మండల అధికారులు తెలిపారు. మొత్తం 14,674 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద 100 మీటర్ల దూరంలో ఎలాంటి ప్రచారాలు జరగకుండా అధికారులు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. ఓటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోంది.

## ఎన్నికలు సజావుగా జరిగేలా

# చర్యలు తీసుకోండి



మక్తల్, : మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సిబ్బందికి సూచించారు. ఊట్కూరులో ఎన్నికల సామగ్రి వితరణ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. ఎన్నికల ప్రక్రియ ముగిసేంత వరకు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఊట్కూరు, మాగనూరు, మక్తల్, కృష్ణా, నర్వ మండలాల్లో పోలింగ్ కేంద్రాలు ఎక్కువగా ఉన్నందున ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. బ్యాలెట్ పత్రాల విషయంలో ఫిర్యాదులు లేకుండా చూడాలన్నారు. పోలింగ్ కేంద్రాలకు విద్యుత్తు అంతరాయం లేకుండా చూడాలన్నారు.

# హైవేపై లారీ డ్రైవర్ దారుణ హత్య

బాల్కొండ, : లారీ డ్రైవర్‌ను గుర్తుతెలియని దుండగులు హత్య చేశారు. ఈ ఘటన జిల్లాలోని ఇందల్‌వాయి మండలం దేవీతండా సమీపంలో 44వ నంబరు జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. ఎస్సై సందీప్, స్థానికుల కథనం ప్రకారం.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ డ్రైవర్ మహమ్మద్ సల్మాన్(48) ఆర్మూర్ నుంచి హైదరాబాద్ వెళ్తున్నాడు. మండలంలోని దేవీతండా సమీపంలో వెనుక నుంచి వచ్చి లారీ నిలిపిన దుండగులు.. ఇనుప రాడ్డుతో దాడిచేసి పరారయ్యారు. రక్తపు మడుగులో పడి ఉన్న సల్మాన్‌ను అక్కడే ఉన్న ఆయన సోదరుడు, దాబా యజమాని మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

## అన్న కుమారుడి మృతదేహం చేరకముందే..

# ఆగిన బాబాయి గుండె

బోధన్, : ధర్పల్లికి చెందిన మచ్చ రవి(45) బతుకు దెరువు నిమిత్తం సౌదీ వెళ్లారు. ఈ క్రమంలో గత నెల 11న అక్కడ జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆయన మృతిచెందారు. మృతదేహం స్వగ్రామానికి వస్తోందని తెలిసి బంధువులు ఇంటికి వచ్చి రోదించగా.. అది తట్టుకోలేక మృతుడి బాబాయ్ రమేష్‌కు బీపీ ఎక్కువైంది. వెంటనే కుటుంబీకులు జిల్లా కేంద్రంలోని ఆస్పత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. కాగా.. స్వగ్రామానికి చేరుకున్న రవి మృతదేహానికి కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఒకే కుటుంబంలో ఇద్దరు మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, బంధువుల రోదనలు అందరిని కంటతడి పెట్టించాయి.

# అమ్మానాన్నలను అనాథలుగా మార్చొద్దు

నాంపల్లి, : కని, పెంచి, ప్రయోజకులను చేసిన తల్లిదండ్రులను వృద్ధాప్యంలో ఒంటరిగా వదిలేయొద్దని నగర సీపీ వీసీ సజ్జనార్ అన్నారు. ఇటీవల కొత్వాల్‌ను ప్రత్యక్షంగా కలిసి ఫిర్యాదు చేస్తున్న బాధితుల్లో అధికశాతం వృద్ధులు ఉంటున్నారు. తమ కష్టార్జితం తీసుకొని వృద్ధాప్యంలో తమకు ఇబ్బందులకు గురిచేస్తున్నట్టు వాపోయారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వయోధికుల ఇబ్బందులు తెలుసుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఎస్‌హెచ్‌వోలను ఆదేశించారు.

# గగనసఖితో అసభ్య ప్రవర్తనపై కేసు

రాజేంద్రనగర్, : గగనతలంలో ప్రయాణిస్తున్న విమానంలో ఓ ప్రయాణికుడు మద్యం మత్తులో చిందులేశాడు. విధుల్లో ఉన్న గగనసఖితో అసభ్యంగా ప్రవర్తించాడు. శంషాబాద్ విమానాశ్రయంలో ఈ నెల 13న చోటు చేసుకున్న ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. విమానాశ్రయం అధికారుల కథనం ప్రకారం.. తమిళనాడుకు చెందిన బాలకృష్ణన్ సౌదీకి వెళ్లాడు. తిరిగి స్వదేశానికి వస్తున్న క్రమంలో విమానంలో ఓ గగనసఖితో అసభ్యంగా ప్రవర్తించాడు. ఎయిర్‌లైన్స్ ప్రతినిధుల ఫిర్యాదు మేరకు ప్రయాణికుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# బాలుడి మృతికి కారకుడైన సవతి తండ్రి అరెస్టు



చాంద్రాయణగుట్ట, : పొరుగింటి వారిని తిట్టాడనే కోపంతో నేలకేసి కొట్టి.. పదకొండేళ్ల బాలుడి మృతికి కారకుడైన సవతి తండ్రి ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు. చాంద్రాయణగుట్ట పోలీసుస్టేషనులో సీఐ ఆర్.గోపి, ఎస్సైలు ఎస్.చంద్రారెడ్డి, వి.శ్రీనివాస్‌రావులతో కలిసి చాంద్రాయణగుట్ట డివిజన్ ఏసీపీ ఎ.సుధాకర్ కేసు వివరాలు వెల్లడించారు. చాంద్రాయణగుట్ట ఘాజిమిల్లత్ కాలనీలో నివసించే నఫీస్‌బేగంకు మొదటి భర్తతో కూతురు(15), కొడుకు అజ్మత్ అజ్గర్(11) కలిగారు. మాసబ్‌టాంక్ ప్రాంతానికి చెందిన ఆటో డ్రైవర్ షేక్ ఇమ్రాన్ (31)ను నఫీస్‌బేగం రెండో వివాహం చేసుకుంది.

## 600 బిలియన్ డాలర్ల

# తొలి సంపన్నుడిగా ఎలన్ మస్క్ రికార్డు

ప్రపంచంలోనే అత్యంత సంపన్నుడైన ఎలన్ మస్క్ మరిన్ని కొత్త రికార్డులతో ఎవ్వరికీ అందనంత ఎత్తుకు వెళ్తున్నారు. తాజాగా ప్రపంచంలోనే 600 బిలియన్ డాలర్ల(మన కరెన్సీలో రూ.54.54 లక్షల కోట్లు) సంపద ఉన్న మొదటివ్యక్తిగా నిలిచారు. మస్క్‌కు చెందిన స్పేస్‌ఎక్స్ స్టార్టప్ 800 బిలియన్ల డాలర్ల విలువతో ఐపీఓకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఆయన సంపద భారీగా పుంజుకుంది. ఈ ఏడాది అక్టోబర్‌లోనే మొదటిసారిగా 500 బిలియన్ డాలర్ల మార్కును అధిగమించిన మస్క్, వచ్చే ఏడాది ఐపీఓకు వస్తున్న స్పేస్‌ఎక్స్‌లో 42 శాతం వాటాను కలిగి ఉన్నట్టు రాయిటర్స్ పేర్కొంది. ఫోర్బ్స్ ప్రకారం, స్పేస్‌ఎక్స్ వాల్యుయేషన్ కారణంగా మస్క్ సంపద 168 బిలియన్ డాలర్లు పెరిగి 677 బిలియన్ డాలర్లకు చేరింది. ఎలక్ట్రిక్ వాహనాల తయారీ కంపెనీ టెస్లాలో మస్క్‌కు దాదాపు 12 శాతం వాటా ఉంది. ఈ ఏడాది ఇప్పటివరకు టెస్లా షేర్లు అమ్మకాలు తగ్గినప్పటికీ 13 శాతం పెరిగాయి. ఎలన్ మస్క్ సంపద 600 బిలియన్ డాలర్లు పెరగడ్మతో ప్రపంచంలో ఏ ధనవంతుడు సాధించని స్థాయిలో సంపదను సంపాదించారు. ఫోర్బ్స్ వివరాల ప్రకారం, ఎలన్ మస్క్ తర్వాత ప్రపంచ సంపన్నుల్లో ఒరాకిల్ ఫౌండర్ ల్యారీ ఎలిసన్ 400 బిలియన్ డాలర్ల మార్కును తాకారు. ఆ తర్వాత ఆయన సంపద క్షీణించింది. ప్రస్తుతం ఆయన సంప్ద 265 బిలియన్ డాలర్ల వద్ద ఉంది.

## ఫ్లిప్‌కార్ట్‌లో గెలాక్సీ డేస్

# సేల్‌ను ప్రకటించిన శాంసంగ్

ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ శాంసంగ్ మొదటిసారి గెలాక్సీ డేస్ సేల్‌ను తీసుకొచ్చింది.ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభించిన ఈ సేల్‌లో భాగంగా కంపెనీ తన స్మార్ట్‌ఫోన్ కొనుగోళ్లపై భారీ రాయితీలు, ప్రయోజనాలు అందిస్తున్నట్టు తెలిపింది.ఈ సేల్ డిసెంబర్ 16–18 మధ్య మూడు రోజులు మాత్రమే ఉంటుందని, ఇది కేవలం ఫ్లిప్‌కార్ట్‌లో మాత్రమే అందుబాటులో ఉంటుందని స్పష్టం చేసింది. ఈ-కామర్స్ యాప్, వెబ్‌సైట్‌లో కస్టమర్లు అధిక ఎక్స్ఛేంజ్ ఆఫర్లు, పెయిర్–అప్ డీల్స్, శాంసంగ్ కేర్ ప్లస్ ప్రయోజనాలు, రివార్డులను కూడా పొందవచ్చని ఫ్లిప్‌కార్ట్ వెల్లడించింది. రూ. 12,000 వరకు ఎక్స్ఛేంజ్ బోనస్‌తో పాటు ఎంపిక చేసిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై అధిక ఎక్స్ఛేంజ్ వాల్యూ పొందవచ్చు. అదనంగా, శాంసంగ్ పెయిర్–అప్ డీల్స్ కూడా తీసుకొచ్చింది. ఇందులో భాగంగా కస్టమర్లు అర్హత కలిగిన గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లతో కొనుగోలు చేసినప్పుడు గెలాక్సీ వేరబుల్స్, యాక్సెసరీలపై రూ. 5000 వరకు ఆదా చేసుకోవచ్చు. ఎంపిక చేసిన శాంసంగ్ ఫోన్‌లు, వేరబుల్స్‌తో పాటు టాబ్లెట్‌లు, ల్యాప్‌టాప్‌లపైనా డిస్కౌంట్‌లను పొందవచ్చు. కస్టమర్లు శాంసంగ్ కేర్ ప్లస్ ప్లాన్‌ను కూడా యాడ్ చేసుకోవచ్చు. ఈ ప్లాన్ అర్హత ఉన్న గెలాక్సీ స్మార్ట్‌ఫోన్‌లపై ప్రమాదవశాత్తు, మరో రకంగా నష్టాలకు దీర్ఘకాలిక మద్దతును అందిస్తుంది.

# వచ్చే ఏడాది భారత వృద్ధి 7.5 శాతం

వచ్చే ఆర్థిక సంవత్సరంలో భారత ఆర్థికవ్యవస్థ 7.5 శాతం వృద్ధి సాధిస్తుందని యాక్సిస్ క్యాపిటల్ నివేదిక తెలిపింది. ఇండియా మార్కెట్ ఔట్‌లుక్–2026 పేరుతో విడుదల చేసిన నివేదిక ప్రకారం, వడ్డీ రేట్లను తగ్గించడం మూలంగా క్రెడిట్ వృద్ధి మరింత మెరుగుపడుతుందని, పెట్టుబడి, వినియోగానికి బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.ప్రభుత్వం తన ఖర్చులను నియంత్రించడం కొనసాగిస్తున్నప్పటికీ, ఒత్తిడి మునుపటి కంటే తేలికగా ఉంటుంది. చౌకైన రుణాల వల్ల వ్యాపారాలు, వినియోగదారుల నుంచి రుణాలు తీసుకునే అవకాశాలు పెరుగుతాయి. తద్వారా ఖర్చు, పెట్టుబడులను పెంచుతుంది. అదే సమయంలో, సులభ వ్యాపార నిబంధనలు, లేబర్ కోడ్స్ మార్పులు, తక్కువ నియంత్రణ అడ్డంకులు వృద్ధికి తోడ్పడతాయని భావిస్తున్నారు. గత కొంత కాలంగా భారత్ 7 శాతం కంటే ఎక్కువగా వృద్ధి చెందుతున్న నేపథ్యంలో, దేశం దీర్ఘకాలిక వృద్ధి సామర్థ్యం ఇంకా ఎక్కువగా ఉందని నిపుణులు నమ్ముతున్నారు. వేగవంతమైన వృద్ధి ఉన్నప్పటికీ, ధరలు అదే స్థాయిలో పెరిగే అవకాశం లేదు. ఆర్థిక వ్యవస్థకు అనుకూలమైన ద్రవ్యోల్బణం 4 శాతానికి దగ్గరగా ఉంటుందని యాక్సిస్ బ్యాంక్ రీసెర్చ్ అంచనా వేసింది.

## వరుస నాలుగు రోజుల తర్వాత

# రూ.1,700 తగ్గిన బంగారం

హద్దుల్లేకుండా పెరుగుతున్న బంగారం ధరలకు బ్రేక్ పడింది. అంతర్జాతీయ సంకేతాలు బలహీనంగా ఉండటం, చాలామంది ఇన్వెస్టర్లు బంగారంలో పెట్టిన పెట్టుబడులను వెనక్కి తీసుకోవడంతో మంగళవారం వరుస నాలుగు రోజుల రికార్డు ర్యాలీ తర్వాత క్షీణించాయి. ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ ప్రకారం, దేశ రాజధానిలో మంగళవారం బంగారం ధరలు రూ. 1,700 తగ్గి పది గ్రాములకు రూ. 1,35,900కి చేరాయి. హైదరాబాద్ మార్కెట్లో స్వచ్ఛమైన బంగారం 10 గ్రాములు రూ.1,520 క్షీణించి రూ. 1,33,950కి పడిపోయాయి. ఆభరణాల తయారీలో వాడే 22 క్యారెట్ల పది గ్రాములు రూ. 1,400 తగ్గి రూ.1,22,700కి చేరాయి. గడిచిన ఐదు రోజుల వ్యవధిలో బంగారం రూ. 6 వేల వరకు పెరిగింది. బంగారం ధరలు లాభాల స్వీకరణ దశకు చేరాయి. అంతర్జాతీయ మార్కెట్లలో పసిడి ధర 4,275 డాలర్ల స్థాయికి పడిపోయి ఒత్తిడికి గురైందని ఎల్‌కేపీ సెక్యూరిటీస్ వైస్ ప్రెసిడెంట్, కమోడిటీ అండ్ కరెన్సీ రీసెర్చ్ అనలిస్ట్ జతీన్ త్రివేది అన్నారు. వెండి ధరలు స్వల్పంగా తగ్గాయి. స్థానిక బులియన్ మార్కెట్లో మంగళవారం వెండి కిలో రూ. 4,000 తగ్గి రూ. 2,11,000కి(అన్ని పన్నులతో కలిపి) చేరింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ స్పాట్ గోల్డ్ ఐదు రోజుల వరుస లాభాల పరంపరకు తెరదించి, 27.80 డాలర్లు క్షీణించింది. ప్రస్తుతం ఔన్సు ధర 4,277.42 డాలర్లకు చేరింది.

## తొలిసారి రూ. 91 మార్కు

# తాకిన రూపాయి విలువ

గ్లోబల్ మార్కెట్ల ముందు భారత రూపాయి వెలవెలబోతోంది. ఇప్పటికే రికార్డు స్థాయి క్షీణతను చూసిన భారత కరెన్సీ రూపాయి, మంగళవారం మరింత పతనమైంది. భారత్–అమెరికా వాణిజ్య ఒప్పందానికి సంబంధించిన ప్రస్తుత పరిణామాలే దేశీయ కరెన్సీ విలువ పడిపోవడానికి కారణమని ప్రభుత్వం రాజ్యసభలో పేర్కొంది. మంగళవారం ఓ దశలో దేశీయ కరెన్సీ అమెరికా డాలర్‌తో పోలిస్తే 36 పైసలు బలహీనపడి రూ. 91.14 వద్ద అత్యంత కనిష్ట స్థాయికి చేరింది. ఆ తర్వాత కొంత కోలుకున్నప్పటికీ, సాయంత్రం సమయానికి రూ. 90.94 వద్ద కొత్త కనిష్టానికి చేరింది. డాలర్ బలహీనత, అంతర్జాతీయ ముడి చమురు ధరలు భారీగా తగ్గడం కూడా దేశీయ కరెన్సీ పతనాన్ని ఆపలేకపోయాయని ఫారెక్స్ ట్రేడర్లు తెలిపారు. గత 10 ట్రేడింగ్ సెషన్లలో రూపాయి డాలర్‌కు రూ. 90 నుంచి రూ. 91కి పడిపోయింది. కేవలం గత ఐదు సెషన్లలోనే రూపాయి డాలర్‌తో పోలిస్తే 1 శాతం క్షీణించింది. మంగళవారం ఈ అంశం రాజ్యసభలో ప్రస్తావనకు రావడంతో, దీనిపై ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో వాణిజ్య లోటు పెరగడం, విదేశీ పెట్టుబడిదారుల నుంచి బలహీనమైన మద్దతు, అమెరికాతో భారత్ వాణిజ్య ఒప్పందంలో జరుగుతున్న పరిణామాలు రూపాయి విలువ క్షీణతను ప్రభావితం చేస్తున్నాయని చెప్పారు. కరెన్సీ విలువ క్షీణించడం ఎగుమతుల్లో పోటీని పెంచుతుంది. ఇది పరోక్షంగా ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావాన్ని చూపుతున్నట్టే. మరోవైపు, విలువ క్షీణత దిగుమతి చేసుకున్న వస్తువుల ధరలను పెంచవచ్చు. అయితే, మారకపు రేటు క్షీణత దేశీయ ధరలపై చూపే మొత్తం ప్రభావం, అంతర్జాతీయ వస్తువుల ధరలు దేశీయ మార్కెట్‌కు ఎంతమేరకు వస్తాయనే దానిపై ఆధారపడి ఉంటుందని ఆయన వివరించారు. 2015లో రూపాయి అమెరికా డాలర్‌తో పోలిస్తే 4.5 శాతం, 2016లో 2.6 శాతం క్షీణించింది. ఆ తర్వాత 2017లో 6.4 శాతం పెరిగిందని డేటా చెబుతోంది.

# అదనపు ఆదాయానికి అడుగులేవీ?

నారాయణపేట, : ప్రభుత్వం ఎక్కడికక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయడం ప్రారంభించాక ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్లకు ఆదాయం క్రమంగా తగ్గిపోతోంది. నిర్వహణ, ఇతర జీతభత్యాలు, అవసరాల కోసం కూడా ఆదాయం సరిపోని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో మార్కెట్ యార్డులు, గోదాములపై సౌర ఫలకాలను ఏర్పాటు చేసి విద్యుదుత్పత్తి ద్వారా అదనపు ఆదాయం సమకూర్చాలని మార్కెటింగ్ శాఖ నిర్ణయించింది. కానీ ఇప్పటి వరకు కార్యరూపం దాల్చలేదు

# బీఆర్‌ఎస్, కాంగ్రెస్ వర్గాల ఘర్షణ

నల్లగొండ, : నల్గొండ జిల్లా డిండి మండలం శాంతిగూడెంలో పోలింగ్ కేంద్రం వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్), కాంగ్రెస్ వర్గాల మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఈ ఘర్షణలో ఒక వ్యక్తికి గాయాలయ్యాయి. పోలింగ్ కేంద్రంలో కాంగ్రెస్ వర్గీయులు ప్రచారం చేస్తున్నారని బీఆర్ఎస్ వర్గీయులు ఆరోపించారు. పోలీసులు రెండు వర్గాలను చెదరగొట్టి పరిస్థితిని అదుపులోకి తెచ్చారు.

# పెద్దాసుపత్రిలో.. పెరగనున్న సేవలు

మిర్యాలగూడ, : సూర్యాపేట ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి(జీజేహెచ్)లో మొత్తం 400 పడకలు అందుబాటులో ఉన్నాయి. వీటిలో 350 జీజేహెచ్, మరో యాభై పడకలు మాతా శిశు సంరక్షణ కేంద్రం (ఎంసీహెచ్)లో భాగంగా ఉన్నాయి. ఇలా ప్రతి వంద పడకలకు 45 చొప్పున 180 మంది మాత్రమే కార్మికులు అందుబాటులో ఉన్నారు. ఇందులో 76 మంది పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్నప్పటికీ ఆశించిన స్థాయిలో పారిశుద్ధ్యం కరవైంది.

# డెంగ్యూతో విద్యార్థి మృతి

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడులోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న సాయి లిఖిత, వారం రోజుల పాటు డెంగ్యూ జ్వరంతో బాధపడి, చికిత్స పొందుతూ హైదరాబాద్‌లో మృతి చెందింది. పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది నిర్లక్ష్యం వల్లే తమ కూతురు చనిపోయిందని ఆరోపిస్తూ, తల్లిదండ్రులు పాఠశాల ఎదుట మృతదేహంతో నిరసన తెలిపారు. సంఘటన స్థలానికి చేరుకున్న మెండోరా ఎస్సై సుహాసిని పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేస్తున్నారు.

## నిందితులపై 24 గంటల్లో

# చర్యలు తీసుకోకపోతే ఈ నెల 19న బంద్



నిజామాబాద్ రూరల్, : ఎల్లారెడ్డి మండలం సోమార్పేట్ ఘటనలో ఆరోపణలు ఎదుర్కొంటున్న నిందితులపై 24 గంటల్లో చర్యలు తీసుకోకపోతే ఈ నెల 19, శుక్రవారం ఎల్లారెడ్డి బందుకు అఖిలపక్షం నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం ఎల్లారెడ్డి శివాజీ చౌరస్తాలో అఖిలపక్షం నాయకులు, సోమార్పేట్ గ్రామస్తులతో కలిసి మీడియాతో మాట్లాడారు. సర్పంచ్ ఎన్నికల ఫలితాల తర్వాత సోమార్పేట్ కు చెందిన సర్పంచ్ కుర్మ పాపయ్య తమ్ముడు కురుమ చిరంజీవి తన ప్రత్యర్థి వర్గం, ఓటమిపాలైన బిట్ల బాలరాజు తో పాటు వారి కుటుంబ సభ్యులపై ట్రాక్టర్ తో ఢీ కొట్టిన సంఘటనలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం:

## పోలీసులు దర్యాప్తు ప్రారంభం

ఆర్మూర్, : కామారెడ్డి జిల్లా బొల్లాక్‌పల్లి గ్రామ పరిధిలోని చెరువులో బుధవారం గుర్తు తెలియని మృతదేహం లభ్యమైంది. సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని, మృతదేహాన్ని వెలికితీసి దర్యాప్తు చేపట్టారు. మృతుని వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది.

## చలి పెరిగింది.. హాజరు తగ్గింది

ఆదిలాబాద్, : రాష్ట్రంలోనే అత్యల్ప ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో నమోదవుతున్న జిల్లా మనది.. పక్షం రోజులుగా చలికి తోడు ఈదురుగాలులు వణుకు పుట్టిస్తున్నాయి. రోజువారీ పనులకు కూలీలు, కార్యాలయాలకు ఉద్యోగులకు ఉదయం 10 గంటలు దాటిన తర్వాత వెళ్తుండగా.. అదే నర్సరీకి వెళ్లే చిన్నారులు మొదలుకొని ఇంటర్ తరగతులకు హాజరయ్యే విద్యార్థులు వణుకుతూ ఉదయం 9 గంటలకే పరుగులు పెడుతున్నారు. చిన్నారులను సమయానికి తయారు చేసేందుకు తల్లిదండ్రులు నానా తంటాలు పడుతున్నారు. చలి తీవ్రతతో బడికి వెళ్లమని చిన్నారులు మారం చేస్తుండగా.. విద్యార్థులు సమయానికి పాఠశాలలకు, కళాశాలలకు వెళ్లేందుకు బద్ధకిస్తున్నారు. ఫలితంగా విద్యార్థుల హాజరుశాతం రోజురోజుకు తగ్గుతుండటం వారి చదువులపై ప్రభావం చూపుతుంది. జిల్లాలో ప్రస్తుతం 7-6 శాతం మేర అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## అడిగే వారు లేరు.. అక్రమ రవాణా జోరు!

బోథ్,: సులభంగా, పారదర్శకంగా.. అనే నినాదంతో ఆన్‌లైన్ పర్మిట్ల విధానాన్ని అమలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం అంతర్రాష్ట్ర రవాణాశాఖ చెక్‌పోస్టులను ఎత్తివేసిన విషయం విదితమే. అదే సమయంలో అక్రమ రవాణాపై నిరంతర నిఘాకు మొబైల్ స్క్వాడ్‌లు, ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ తనిఖీ కొనసాగుతుందని ప్రకటించింది. అయితే కొత్త విధానం మాత్రం అమలుకు నోచుకోవడం లేదు. చెక్‌పోస్టులు ఎత్తేసి రెండు నెలలు కావస్తున్నా.. సంచార వాహన తనిఖీలు జాడలేకపోవడం గమనార్హం. రహదారులపై ఏర్పాటు చేస్తామని ప్రకటించిన ఏఎన్‌సీపీఆర్ (ఆటో నంబర్ ప్లేట్ రీడర్) ఎక్కడా కనిపించడం లేదు. దీంతో అడిగే వారు లేక అక్రమ రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది.

## శిశువు మృతి.. ఆసుపత్రి ఎదుట ఆందోళన

నిర్మల్, : మంచిర్యాల నగరంలోని ఓ ప్రైవేటు ప్రసూతి ఆసుపత్రిలో శిశువు మృతి చెందిన ఘటన ఆందోళనకు దారితీసింది. సోమవారం అర్ధరాత్రి మొదలైన నిరసన రాత్రి వరకు కొనసాగింది. బాధిత కుటుంబసభ్యులు బందోబస్తుకు వచ్చిన పోలీసులపై ఆరోపణలు చేయడంతో ఉద్రిక్తత నెలకొంది. సీఐ, ఏసీపీ స్థాయి అధికారులు వచ్చి సర్దిచెప్పినా నియంత్రణలోకి రాలేదు. వైద్యురాలు, సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే శిశువు మృతి చెందిందంటూ మండిపడ్డారు.

## సింగరేణిలో ఆగిన పింఛన్లు 10,490

ఖానాపూర్,: సింగరేణిలో సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన విశ్రాంత కార్మికులు అనేక మంది కొత్త తరహాలో జీవన ప్రమాణ పత్రాలు(డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్) సమర్పించక ఇబ్బందులు పడుతున్నారు. సీఎంపీఎఫ్ సంస్థ భవిష్యత్తులో పింఛనర్లు మరణించినా, వారి భాగస్వాములకు సకాలంలో పింఛను అందించేందుకు డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ల(డీఎల్‌సీ) విధానాన్ని ప్రవేశపెట్టింది. దీనిపై అవగాహన కల్పించేందుకు సింగరేణి విస్తరించిన అన్ని జిల్లాల్లో చైతన్య సమావేశాలు సైతం నిర్వహించింది. వీటిని సమర్పించడానికి నవంబరు నెలాఖరు వరకు గడువు విధించింది. సమాచారలోపంతో గ్రామీణ ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు సకాలంలో పత్రాలు సమర్పించకపోవడంతో సింగరేణి వ్యాప్తంగా 10,490 మంది విశ్రాంతులకు డిసెంబరులో రావాల్సిన పింఛను నిలిచిపోయింది.

## 105 ఏళ్ల వీరవ్వ ఓటుతో స్ఫూర్తినిచ్చారు



మానకొండూరు, సైదాపూర్ మండలం పేరుకపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో 105 ఏళ్ల మేడిశెట్టి వీరవ్వ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధాప్యాన్ని లెక్కచేయకుండా పోలింగ్ కేంద్రానికి స్వయంగా నడుచుకుంటూ వెళ్లి ఓటేయడం ద్వారా ప్రజాస్వామ్యంపై తన బాధ్యతను చాటుకున్నారు. వీరవ్వ చూపిన ఉత్సాహం గ్రామస్థులకు, యువతకు స్ఫూర్తినిచ్చింది.

## సమ్మక్క సారలమ్మ మహా జాతర.. దేవస్థానంలో విస్తృత ఏర్పాట్లు



కరీంనగర్, సమ్మక్క సారలమ్మ మహా జాతర సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు చేశారు. ఉచిత, ప్రత్యేక, అతి శీఘ్ర దర్శనాల కోసం ప్రత్యేక క్యూలైన్లు, వాష్‌రూమ్ సదుపాయాలు కల్పించారు. నూతన కళ్యాణకట్ట, షవర్లు, తాగునీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. విఐపీ రోడ్డులో స్వామి, అమ్మవార్ల డిజైన్లతో అలంకరణలు చేపట్టారు. దర్శనం, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులకు సూచనలు జారీ అయ్యాయి.

## భీమన్న గుడిలో ఇది తాజా పరిస్థితి

సిరిసిల్ల, : రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ రాజన్న ఆలయంతో పాటు భీమన్న ఆలయానికి బుధవారం అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. అర్చకులు, వేద పండితులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు రాజన్న స్వామివారికి కోడె మొక్కులు చెల్లించుకుని, అభిషేక పూజల్లో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ అధికారులు ఏర్పాట్లు పర్యవేక్షించారు.

## బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ



వేములవాడ,: మూడవ విడత సర్పంచ్ ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. బుధవారం ఇబ్రహీం నగర్, గొల్లపల్లి, బత్కపల్లి, నంచర్ల గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను ఆయన సందర్శించారు. ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు.

### దుబాయి పోలీసుల అదుపులో

## కల్లెడ యువకుడు

హుజూరాబాద్, : జగిత్యాల గ్రామీణ మండలం కల్లెడకు చెందిన యువకుడిని దుబాయిలోని షార్జా ఎయిర్‌పోర్టులో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు గ్రామస్థులకు సమాచారం అందింది. గ్రామానికి చెందిన గాలిపెల్లి మధు దాదాపు ఏడాది కిందట ఉపాధి కోసం దుబాయి వెళ్లారు. రెండు రోజుల కిందట స్వదేశం వచ్చేందుకు షార్జాలోని విమానాశ్రయానికి వెళ్లారు. సిబ్బంది పాస్‌పోర్టును పరిశీలించే క్రమంలో అక్కడి పోలీసులు అదుపులోకి తీసుకొన్నారు. పాస్‌పోర్టును, సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు సెల్‌ఫోన్ తీసుకొనే ముందు మధు వాట్సప్‌లో కుటుంబ సభ్యులకు వాయిస్ మెసేజ్ పంపారు. అతడి ఐడీ కార్డుపై గుర్తు తెలియని వ్యక్తులు క్రెడిట్ కార్డులు, బ్యాంకు రుణాలు తీసుకున్నట్లు కుటుంబ సభ్యులు చెబుతున్నారు.

## వీధి వ్యాపారులకు భరోసా ఏదీ!

చొప్పదండి, : పట్టణాల్లో వీధి వ్యాపారుల ఆర్థిక పరిస్థితి దుర్భరంగా మారింది. అధిక వడ్డీకి తెచ్చిన అప్పులు, అరువుతో తెచ్చిన సామగ్రిని విక్రయిస్తుండగా సరైన అమ్మకాలు లేక నష్టాలు వెంటాడుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు కేంద్ర ప్రభుత్వం వీధి వ్యాపారుల కోసం ఆత్మనిర్భర్ నిధి(పీఎం స్వనిధి సమృద్ధి)ని ప్రవేశపెట్టింది. తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం, రాయితీలు కల్పించడం, వ్యాపారుల కుటుంబాల సామాజిక, ఆర్థిక స్థితిగతులను తెలుసుకొని సంక్షేమ పథకాల్లో చోటు కల్పించడం ఈ పథకం ముఖ్య ఉద్దేశాలు. గుర్తించిన చిరు వ్యాపారులకు తక్కువ వడ్డీకి రుణం అందజేస్తారు. సక్రమంగా తిరిగి చెల్లించిన వారికి రుణ మొత్తం పెంచి ఇస్తారు. తెల్ల రేషన్ కార్డున్న వారు పథకానికి అర్హులు.

### ఓటరుపై చేయిచేసుకున్న అభ్యర్థి..

## ఇరు వర్గాల మధ్య ఘర్షణ



ఖమ్మం, : ఖమ్మం జిల్లా టేకులపల్లి(M) బద్దుతండాలో కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య ఘర్షణ జరిగింది. ఓ వ్యక్తి తొలుత గుర్తింపు కార్డు లేకుండా పోలింగ్ కేంద్రానికి వెళ్లగా ఓటేసేందుకు అధికారులు నిరాకరించడంతో వెనుదిరిగాడు. ఆ తర్వాత గుర్తింపు కార్డుతో మరోసారి అక్కడికి వచ్చాడు. ఈ క్రమంలో గమనించిన కాంగ్రెస్ అభ్యర్థి భూక్యా గంగారావు. సదరు వ్యక్తి దొంగ ఓటు వేస్తున్నాడని ఆరోపిస్తూ అతడిపై చేయిచేసుకున్నాడు. దీంతో ఇరు పార్టీల కార్యకర్తల మధ్య ఘర్షణకు దారి తీసింది. పోలీసులు ఇరు వర్గాలను చెదరగొట్టారు.

## పోలింగ్ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

సత్తుపల్లి, : ఖమ్మం జిల్లాలో మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ బుధవారం ప్రశాంతంగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఆయన తల్లాడ మండలం పినపాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న పోలింగ్ సరళిని పరిశీలించి, పోలింగ్ సిబ్బందితో మాట్లాడి ఓటింగ్ వివరాలను తెలుసుకున్నారు. అనంతరం అధికారులకు పలు సూచనలు చేశారు.

### ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి

## ఆత్మహత్యాయత్నం

మధిర, : ఖమ్మం జిల్లా రఘునాథపాలెం(మ) హర్యా తండాలో జరిగిన ఎన్నికల్లో ఒక్క ఓటు తేడాతో ఓడిపోయిన సర్పంచ్ అభ్యర్థి మాలోత్ రంగ ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఎన్నికల్లో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ, రూ.70 లక్షల వరకు ఖర్చు చేసినట్లు తెలిపారు. గతంలో ట్యాంకర్ ఎక్కి నిరసన తెలిపిన ఆయన, రీకౌంటింగ్ చేస్తామని అధికారులు హామీ ఇచ్చినా స్పందన రాకపోవడంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకున్నారు

## 11గంటల వరకు 60. 09 శాతం పోలింగ్ నమోదు

వైరా, : కారేపల్లి మండలంలో మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలు బుధవారం ఉదయం 7 గంటల నుండి ప్రశాంతంగా జరుగుతున్నాయి. ఉదయం 11 గంటల వరకు 60.09 శాతం పోలింగ్ నమోదయింది. మొత్తం 20,429 పురుషులకు గాను 11,528 మంది, 21,365 స్త్రీలకు గాను 13,586 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. పోలింగ్ కు మరికొద్ది సమయమే ఉండడంతో ఓటర్లు కేంద్రాల వద్దకు బారులు తీరారు. ఒంటిగంట వరకు పోలింగ్ జరగనుంది.

## రూ. 95 వేల నగదు పట్టివేత

పాలేరు, : కల్లూరు మండలంలోని చెన్నూరులో ఎన్నికల నిబంధనల ఉల్లంఘన కలకలం రేపింది. ఓ ఇంటర్నెట్ దుకాణం వేదికగా ఓటర్లకు నగదు పంపిణీ చేస్తున్నారన్న సమాచారంతో ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారులు మెరుపు దాడి చేశారు. ఈ తనిఖీల్లో లెక్కచూపని రూ. 95,000 నగదును అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం దుకాణ నిర్వాహకుడిని అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్ కు తరలించారు.

### ఓటు వేయడానికి వచ్చి

## స్పృహ తప్పి పడిన మహిళ



ములుగు, : జనగామ జిల్లా పాలకుర్తి మండలం పోలింగ్ కేంద్రం వద్ద ఓటు వేయడానికి వచ్చిన ఒక మహిళ స్పృహ తప్పి పడిపోయింది. ఈ ఘటనతో అక్కడి అధికారులు వెంటనే స్పందించి, మహిళను స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుండగా ఈ సంఘటన చోటుచేసుకుంది.

### 22 ఏళ్లకే సర్పంచిగా

## భూక్య సోనియా విజయం

వరంగల్ ఈస్ట్, : మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం పెద్దనాగారం స్టేజీలో 22 ఏళ్ల భూక్య సోనియా కాంగ్రెస్ మద్దతుదారుగా సర్పంచిగా ఎన్నికయ్యారు. ఆదివారం జరిగిన ఎన్నికల్లో జగ్యాతండాకు చెందిన లూనావత్ విజయపై ఐదు ఓట్ల మెజార్టీతో ఆమె గెలుపొందారు. తక్కువ వయసులో సర్పంచిగా విజయం సాధించడం సంతోషంగా ఉందని సోనియా తెలిపారు.

### పోలింగ్ సరళి, బందోబస్తు

## ఏర్పాట్లు పరిశీలించిన ఎస్పీ

వరంగల్ వెస్ట్, : గ్రామపంచాయతీ మూడో విడత ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లా మల్హర్ రావు మండలం తాడిచెర్ల గ్రామాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ సందర్శించారు. పోలింగ్ సరళి, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన ఆయన, ప్రజలు ఎలాంటి భయాలు లేకుండా ప్రశాంతంగా ఓటు వేయాలని సూచించారు. విధుల్లో ఉన్న పోలీసు అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.

## చిట్‌ఫండ్ బాధితులకు రూ.3 కోట్ల పంపిణీ

వర్ధన్నపేట, : స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ కమిషనర్ డాక్టర్ ప్రకాశ్, జిల్లా ఇన్‌స్పెక్టర్ జనరల్ సుభాషిణి ఆదేశాల మేరకు కనకదుర్గ చిట్‌ఫండ్ కంపెనీ బాధితులు 37 మందికి జిల్లా రిజిస్ట్రార్ బి.ప్రవీణ్, సహాయక రిజిస్ట్రార్ ప్రవళిక రూ.3 కోట్లు పంపిణీ చేశారు. చిట్‌ఫండ్స్ కంపెనీలో చీటీలు వేసినవారికి డబ్బులు తిరిగి చెల్లించకుండా వేధిస్తుండటంతో వారు జిల్లా రిజిస్ట్రార్‌ను ఆశ్రయించారు. దీనిపై విచారణ జరిపి చిట్‌ఫండ్ కంపెనీ డిపాజిట్ నుంచి రూ.3 కోట్లను బాధితులకు అందజేశారు.

## ఎన్నికల వేళ ఉలికిపాటు

పరకాల, : స్థానిక సంస్థల ఎన్నికల వేళ మావోయిస్టుల అరెస్టుతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉలిక్కిపడింది. అందులో రాష్ట్ర అగ్రనేత ములుగు జిల్లా తాడ్వాయి మండలంలోని కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు ఎలియాస్ దామోదర్ కూడా ఉన్నట్లు వదంతులు వ్యాపించడంతో ములుగు జిల్లాలో చర్చనీయాంశం అయింది. కుమురంభీం జిల్లా సిర్పూర్(యు) మండలం పంగిడి పంచాయతీ అనుబంధ గూడెం అయిన పెద్దదోబకు మూడు కిలోమీటర్ల దూరంలో ఓ నిర్జన ప్రాంతంలోని గుడిసెలో 16 మంది మావోయిస్టులు తలదాచుకున్నట్లు స్టేట్ ఇంటెలిజెన్స్ బ్యూరో (ఎస్ఐబీ) పసిగట్టి ఇచ్చిన సమాచారంతో కుమురంభీం జిల్లా ఏఎస్పీ చిత్తరంజన్ నేతృత్వంలోని ప్రత్యేక పోలీసు బృందం తెల్లవారుజామున ఆ గుడిసెను చుట్టుముట్టి, వారిని అదుపులోకి తీసుకుంది.

## అప్పు వేధింపుల కారణంగా వ్యక్తి ఆత్మహత్య

మెదక్, : మెదక్ పట్టణంలో అప్పుల వేధింపులు తాళలేక ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. కువత్ ఇస్లాంకు చెందిన మహమ్మద్ షాదుల్లా హుస్సేన్ (45) పోస్ట్ ఆఫీస్ సమీపంలో టీ స్టాల్ నడుపుతూ జీవనం సాగించేవారు. సుమారు రూ. 30 లక్షల అప్పులు చేసిన ఆయన, అప్పు ఇచ్చిన వారి వేధింపులతో తీవ్ర మనోవేదనకు గురై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారని తల్లి ఫాతిమా స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటన పట్టణంలో కలకలం రేపింది.

## ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారు: ఎమ్మెల్యే

నర్సాపూర్, : శివంపేట మండలం గోమారం పోలింగ్ కేంద్రంలో ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి మూడో దశ పంచాయతీ పోలింగ్ లో తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడుతూ, ఇటీవల కొన్ని ప్రాంతాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, కొన్ని చోట్ల ప్రచార సమయంలో అడ్డంకులు, భయపెట్టే చర్యలు కనబడుతున్నాయని ఆరోపించారు.

### ప్రశాంతంగా మూడో విడత

## ఎన్నికల పోలింగ్ ప్రక్రియ

గజ్వేల్, : తెలంగాణ వ్యాప్తంగా మూడో విడత పంచాయతీ ఎన్నికల పోలింగ్ కొనసాగుతోంది. సిద్దిపేట జిల్లా కుకునూర్‌పల్లిలో నిర్వహిస్తున్న పోలింగ్ కేంద్రాన్ని సీపీ విజయ్‌కుమార్ పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో మూడో విడత ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన, ఎక్సైజ్ పరంగా 399 కేసులు నమోదు చేశామన్నారు. గత ఐదేళ్ల నుంచి పలు కేసుల్లో ఉన్న 3 వేల మందిని బైండోవర్ చేసినట్లు చెప్పారు.

## యూరియా కావాలా.. యాప్‌లో బుక్ చేసుకో

సిద్దిపేట, : యూరియా కోసం రైతుల ఏటా ఎదుర్కొంటున్న బారుల బాధలు తీర్చేందుకు ప్రభుత్వం కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా ఇంటి నుంచే బుక్ చేసుకునే వెసలుబాటు తీసుకొచ్చింది. ఇక నుంచి యూరియా అవసరం ఉన్న రైతులు యాప్‌లో బుకింగ్ చేసుకోవచ్చు.. దీనిని ఈనెల 20 నుంచి పలు జిల్లాల్లో సన్నాహకంగా పరీక్షించనున్నారు. జిల్లాలో మూడు లక్షలకుపైగా రైతులున్నారు. వానాకాలం, యాసంగి రెండు సీజన్‌లలో కలిసి మొత్తం 8 లక్షల ఎకరాలకుపైగా పంటలు సాగు చేస్తున్నారు. ఇందులో ప్రధానంగా వరి, పత్తి, మొక్కజొన్న పంటలు సాగు చేస్తున్నారు. వీటికి యూరియా అవసరం ఎక్కువగా ఉంటుంది.

## జానంపేటలో పోలింగ్ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్

మహబూబ్‌నగర్, : మహబూబ్ నగర్ జిల్లా మూసాపేట మండలం జానంపేటలో ఎన్నికల సరళిని జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మధ్యాహ్నం ఒంటి గంటకు పోలింగ్ ముగిసిన వెంటనే, రెండు గంటల నుండి ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. కౌంటింగ్ ప్రక్రియలో సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు సజావుగా పూర్తి చేయాలని సూచించారు.

### అన్నసాగర్‌లో ఓటు వేసిన

## దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల



దేవరకద్ర, : మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి బుధవారం భూత్పూర్ మండలం అన్నసాగర్ పోలింగ్ కేంద్రంలో తన కుటుంబ సభ్యులతో కలిసి ఓటు వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అధికార పార్టీ నేతలు బీఆర్ఎస్ అభ్యర్థులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా తమ అభ్యర్థులు పట్టుదలతో పోరాడుతున్నారని, ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు మెజారిటీ స్థానాలను గెలుచుకుంటారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# మేడ్చల్లో ఘనంగా వందేమాతరం ర్యాలీ సభ

### - వందేమాతరం గీతానికి 150 సంవత్సారాలు గడిచిన పార్వదినంగా



**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మేడ్చల్ నగర వందేమాతర కమిటీ నిర్వహికులు పాతూరి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మేడ్చల్ లో భారీ ర్యాలీ నిర్వహించారు. ఉదయం 9 గంటలకు వివేకానంద విగ్రహం నుండి ర్యాలీ గా విద్యారలు యువకులు రాజకీయ సామజిక సంస్థల నాయకులు కలిసి ఎండిఓ కార్యాలయ మైదానం వరకు ర్యాలీ నిర్వహించారు.. ఈ సందర్భంగా వందేమాతర గీతాన్ని పూర్తి గా ఆలాపన చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మేడ్చల్ సర్కిల్ పోలీస్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతు విద్యార్థులు యువకులు ప్రతి భారతీయుడు తమ తమ వృత్తుల్లో చేసే పనుల్లో దేశం దేశా అభివృద్ధి కొరకు పని చెయ్యాలని కోరారు. పాతూరి సుధాకర్ రెడ్డి, శైలజ హరినాద్ వేముల శ్రీనివాస్ రెడ్డి మేడ్చల్ బీజేపీ కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు మాట్లాడుతు దేశం కొరకు వందేమాతర నినాదం తో లాఠీలు, తుటాలకు ఎదురు నిలిచి లక్షల మంది ప్రాణ త్యాగలతో వెయ్యి సంవత్సరాల విదేశీ ముస్లిం బ్రిటిష్ పాలకుల అరాచక హత్యాచారాల బానిసత్వం నుండి మనకు స్వాతంత్రం వచిందన్నా రు. అలాంటి స్వాతంత్రన్ని నిలుపు కొని దేశాన్ని దేశా సకల జనుల అభివృద్ధి హితం లక్షల సంవత్సరాల భారతీయ సంస్కృతి హిందూత్వాన్ని రక్షించాలిసిన బాధ్యత ప్రతి భారతీయుడిది ని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ మేడ్చల్ మున్సిపల్ వైస్ చైర్మన్ చిర్ల రమేష్, పాతూరి ప్రభాకర్ రెడ్డి, పడాల రఘురాం పటేల్, దోసరి రామచంద్రారెడ్డి, నరసింహులు, తలారి మధు ముదిరాజ్, రాళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, కొండం రమేష్ ముదిరాజ్, సత్యనారాయణ యాదవ్, మల్లికార్జున్, లింగం హరిబాబు రెడ్డి జాకెట బాబు రాజ్, వేముల సత్యనారాయణ రెడ్డి, అర్జున్, రాజు, పలు పాఠశాలల కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.



## పవర్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుర్రం ప్రవీణ్ గౌడ్



వేములవాడ (ప్రశ్న న్యూస్) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండలంలోని బొల్లారం గ్రామంలో పవర్ యూత్ అసోసియేషన్ నూతన కమిటీ ఏర్పాటులో భాగంగా గుర్రం ప్రవీణ్ గౌడ్ ను అధ్యక్షుడిగా బుధవారం యూత్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ యువత సమిష్టి అభిప్రాయంతో ఆయనకు బాధ్యతలు అప్పగించారు.ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ మాట్లాడుతూ, యువత అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తానని, గ్రామ సంక్షేమ కార్యక్రమాల్లో యూత్‌ను ముందుండి నడిపిస్తానని తెలిపారు. గ్రామ అభివృద్ధికి అవసరమైన ప్రతి అంశంపై పోరాటం చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రమేష్, కార్యనిర్వహణ అధ్యక్షులు దుద్దేటి రాకేష్ ముదిరాజ్, యూత్ సభ్యులు సాయి, వంశీ, సుధీర్, రంజిత్, అభి, శివ, అభిషేక్, గౌతమ్ తదితరులు పాల్గొని సంఘానికి సహకారం అందిస్తామని తెలిపారు.

## ఫీజు రీయింబర్స్మెంట్ నిధులు విడుదల చేయకపోతే ఉద్యమం ఉధృతం

- విద్యాశాఖ మంత్రి ని వెంటనే నియమించాలి
- ఏ.ఐ.ఎస్.బి. తెలంగాణ రాష్ట్ర నేత :అతికం రాజశేఖర్ గౌడ్



కరీంనగర్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఏఐఎస్‌బీ రాష్ట్ర నాయకులు అతికం రాజశేఖర్ గౌడ్ తీవ్ర విమర్శలు చేశారు. ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ నిధులు పెండింగ్‌లో ఉండటంతో వేలాది మంది విద్యార్థులు చదువులు మధ్యలోనే ఆపుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యారంగ సంస్కరణలు చేపడతామని హామీలు ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం మాటలకే పరిమితమైందని, విద్యార్థుల సమస్యలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న అన్ని ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యాశాఖకు పూర్తి స్థాయి మంత్రి లేకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యారంగంపై చిత్తశుద్ధి ఉంటే వెంటనే విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో రాజీ పడబోమని, సమస్యల పరిష్కారం వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఏఐఎస్‌బీ నాయకులు అనిల్, వేణు,గణేష్,సాయి రామ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధిలో ముందుంటాం గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్



ఉప్పల్ (ప్రశ్న న్యూస్) రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం బొల్లేపల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన స్వతంత్ర అభ్యర్థి గోధా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ గెలుపొందిన సందర్భంగా వారికి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ గోదా రమాదేవి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఆదరించి మా విజయానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నామని గ్రామ అభివృద్ధికి తోడ్పడుతామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చెట్టుకూరి దినేష్ కుమార్ ,గుడుగుంట్ల వెంకటేష్ ,మద రవి ,గణేష్ నేత ,చెరుకు సాయి రామ్ గౌడ్ తదితరులు పాల్గొనారు.

## ప్రజాస్వామ్యానికి బాసటగా నిలిచిన సబ్ ఇన్స్పెక్టర్ చల్లా వెంకట్రాజం



వేములవాడ / ఎల్లారెడ్డిపేట (ప్రశ్న న్యూస్) ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటు విలువైనదేనని మరోసారి పోలీసుల మానవీయ చర్య చాటింది. మూడో దశ గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా ఎల్లారెడ్డిపేట మండలం,వెంకటాపురం గ్రామ పోలింగ్ కేంద్రానికి ఓ వృద్ధురాలు ఓటు వేయడానికి వచ్చింది. అయితే అధిక వయస్సు కారణంగా నడవలేని పరిస్థితిలో ఆమె పోలింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంది.ఈ దృశ్యాన్ని గమనించిన వేములవాడ రూరల్ ఎస్సై చల్లా వెంకట్రాజం తక్షణమే స్పందించారు. విధుల్లో ఉన్నప్పటికీ మానవత్వాన్ని ముందుంచి, వృద్ధురాలిని స్వయంగా వీల్‌చైర్‌లో పోలింగ్ కేంద్రం లోపలికి తీసుకెళ్లారు. ఆమె ఓటు హక్కును పూర్తిగా వినియోగించుకునే వరకు దగ్గరుండి సహాయం అందించారు.ఖాకీ అంటే కేవలం చట్టం అమలే కాదు, ప్రజల పట్ల బాధ్యత, సహానుభూతి కూడా అన్నది ఎస్సై వెంకట్రాజం తన చర్యల ద్వారా నిరూపించారు. ఆయన మానవీయ సేవా దృక్పథానికి అక్కడి ఓటర్లు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రశంసలు కురిపించారు.

## ముచ్చటగా మూడోసారి ట్రంప్ కుమారుడి నిశ్చితార్థం



అగ్రరాజ్యం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమారుడు డొనాల్డ్ ట్రంప్ జూనియర్ తన వ్యక్తిగత జీవితంలో కొత్త అధ్యాయాన్ని ప్రారంభించారు. తన ప్రియురాలు, మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో నిశ్చితార్థం చేసుకున్నట్లు ఆయన అధికారికంగా ప్రకటించారు.ఇప్పటికే రెండు సార్లు నిశ్చితార్థం చేసుకున్న ఈయనకు ఇది మూడో నిశ్చితార్థం కావడం గమనార్హం. అయితే ఈ శుభవార్తను ట్రంప్ జూనియర్ వైట్‌హౌస్‌లో నిర్వహించిన ప్రీ-క్రిస్మస్ వేడుకల సందర్భంగా తెలియజేశారు. ఈ వేడుకలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో పాటు అనేక మంది ప్రభుత్వ అధికారులు, ప్రముఖ రాజకీయ నాయకులు పాల్గొన్నారు. ట్రంప్ కుటుంబానికి క్రిస్మస్ పండుగ సందర్భంగా ఈ నిశ్చితార్థం ఒక తీపి కబురుగా మారింది. ట్రంప్ జూనియర్ గతంలో కూడా వివాహ జీవితాన్ని అనుభవించారు. 2005లో తొలిసారి ట్రంప్ జూనియర్ పెళ్లి చేసుకున్నారు. వెనెసా అనే అమ్మాయితో ఈయన వివాహం జరగ్గా.. 13 ఏళ్ల పాటు సంతోషంగా గడిపారు. వీరి అన్యోన్య దాంపత్యానికి ప్రతీకలుగా మొత్తంగా ఐదుగురు పిల్లలు జన్మించారు. కానీ భార్యాభర్తల ఇద్దరి మధ్యా గొడవలు రావడంతో.. 2018లో విడాకులు తీసుకున్నారు. అప్పటి నుంచి ఎవరి జీవితంలో వారు ముందుకు సాగుతున్నారు. భార్యతో విడిపోయిన రెండేళ్లకే ట్రంప్ జూనియర్ మరో అమ్మాయితో ప్రేమలో పడ్డారు. ముఖ్యంగా ఫాక్స్‌న్యూస్ మాజీ హోస్ట్ కింబర్లీతో కొన్నాళ్లు డేటింగ్ చేసి ఆపై పెళ్లి చేసుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈక్రమంలోనే 2020లో ఆమెతో నిశ్చితార్థం చేసుకున్నారు. కానీ ఆ తర్వాత వీరిద్దరి మధ్య మనస్పర్థలు వచ్చాయి. దీంతో ఇద్దరూ ఒకరికొకరు బ్రేకప్ చెప్పేసుకుని.. నిశ్చితార్థాన్ని రద్దు చేసుకున్నారు. ఆ తర్వాత కొంత కాలానికే ట్రంప్ జూనియర్.. మరో అమ్మాయితో ప్రేమలో పడిపోయారు. ముఖ్యంగా మోడల్, సామాజికవేత్త అయిన బెట్టినా ఆండర్సన్‌తో ఈయన డేటింగ్ చేశారు. ఇందుకు సంబంధించి అనేక వార్తలు వచ్చాయి. వీరిద్దరూ కలిసి ఉన్న ఫొటోలు కూడా సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈక్రమంలోనే వీరిద్దరూ పెళ్లి చేసుకుంటారనే ఊహాగానాలు వ్యక్తం అయ్యాయి.

## నీలోజిపల్లి గ్రామ పాలకవర్గానికి జోగినిపల్లి సంతోష్ కుమార్ అభినందనలు - శుభాకాంక్షలు

- సర్పంచ్ అనుముల భాస్కర్ ఆధ్వర్యంలో ఎర్రవెల్లి కి తరలివెల్లిన ప్రజాప్రతినిధులు



బోయినిపల్లి (ప్రశ్న న్యూస్) గ్రీన్ ఇండియా ఛాలెంజ్ సృష్టికర్త, మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ను నీలోజిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో గ్రామ సర్పంచ్ అనుముల భాస్కర్, ఉప సర్పంచ్ కుసుంబ మహేందర్, వార్డు సభ్యులు,పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు బుధవారం ఎర్రవెల్లి లోని కేసీఆర్ ఫామ్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జోగినిపల్లి సంతోష్ కుమార్ నూతనంగా ఎన్నికైన సర్పంచ్, పాలకవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, అభినందించి,గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ పరిరక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై కాసేపు చర్చించారు. పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి గ్రామంలో మొక్కలు నాటే కార్యక్రమాలు చేపట్టాలని జోగినిపల్లి సంతోష్ కుమార్ సూచించారు. ఈ కార్యక్రమానికి,గ్రామ అభివృద్ధి కోసం తమ పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.జోగినిపల్లి సంతోష్ కుమార్ ను కలిసిన వారిలో నీలోజిపల్లి నూతన గ్రామ పాలకవర్గం సభ్యులతో పాటుగా మాజీ జడ్పీటీసీ కొనుకటి లచ్చిరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కొనుకటి నాగయ్య, తదితరులు ఉన్నారు.

## పల్లెలో చిచ్చు పెట్టిన పంచాయతీ ఎన్నికలు

### నైతిక విలువలు మరిచిన ఓటర్లు

### సముదాయించి సర్ది చెప్పిన పోలీసులు



సిరిసిల్ల (ప్రశ్న న్యూస్) పచ్చని పల్లెలో పంచాయతీ ఎన్నికలు చిచ్చు రేపాయి. అన్నదమ్ముల మధ్య ఘర్షణ పక్క పార్టీ అభ్యర్థికి వరంగా మారి విజయం పొందాడు. ఇలాంటి ఘటనలు అనేకం చోటుచేసుకున్నాయి. నైతిక విలువలు మరిచిన ఓటర్లు డబ్బులకు దాసోహం అవుతూ, మద్యానికి బానిసలు అవుతూ ఎవరు ఏ గిఫ్ట్ ఇస్తారని చలికాలంలో కూడా తలుపులు తెరుచుకొని కాచుకొని కూర్చొని చూస్తున్నారు. ఇలా అందిన కాడికి దండుకొని ఎవరికో ఒకరికి ఓటు వేసి చేతులు దులుపుకుంటున్నారు. పోటీ చేసిన అభ్యర్థులు ఆస్తులు పోగొట్టుకోవడంతో పాటు ప్రాణాలు కూడా తీసుకుంటున్న ఘటనలు అనేకం చోటుచేసుకుంటున్నాయి.

### సముదాయించి సర్ది చెప్పిన పోలీసులు

ఎల్లారెడ్డిపేట మండలం పోతిరెడ్డి పల్లె గ్రామంలో అన్నదమ్ముల కుటుంబాలు ఎన్నికల్లో పోటీ చేయడంతో మరో పార్టీ అభ్యర్థి గెలిచాడు. నీ కారణంగానే మేము ఓడిపోయాం అంటూ ఘర్షణ పడ్డారు. అక్కడికి చేరుకున్న పోలీసులు సర్ది చెప్పడంతో సమస్య సద్దుమణిగింది.

### జిల్లాలో మూడో ఫేజ్ పోలింగ్ శాతం 79.14.

### మొత్తం 1,25,324 ఓట్లలో పోలైన ఓట్లు 99,183.

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మూడో ఫేజ్ ఎన్నికల పోలింగ్ శాతం నమోదు %ఎస్త్ర% అయింది. ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, ముస్తాబాద్, గంభీరావుపేట మండలాల్లో బుధవారం పోలింగ్ నిర్వహించారు. నాలుగు మండలాల్లో కలిపి మొత్తం 1,25,324ఓట్లు ఉండగా, 99,183పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 79.14 శాతం పోలింగ్ నమోదు అయింది. మండలాల వారిగా ఓటర్లు. నమోదు అయిన పోలింగ్ శాతం వీర్నపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 11,066 మంది ఉండగా, 9,065మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 81.92 శాతం నమోదు అయింది.ముస్తాబాద్ మండలంలో మొత్తం ఓటర్లు 37,711 మంది ఉండగా, 30,434 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 80.70 శాతం నమోదు అయింది.గంభీరావుపేట మండలంలో మొత్తం ఓటర్లు 36,135 మంది ఉండగా, 28,816మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 79.75 శాతం నమోదు అయింది.ఎల్లారెడ్డిపేట మండలంలో మొత్తం ఓటర్లు 40,412 మంది ఉండగా, 30,868 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 76.38 శాతం నమోదు అయింది.

# ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్న 'చికిరి చికిరి'




మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ మరోసారి స్టార్ పవర్‌తో అదరగొట్టారు. ఆయన అప్ కమింగ్ 'పెద్ది' చిత్రం నుంచి విడుదలైన ఫస్ట్ సింగిల్ 'చికిరి చికిరి' ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. ఈ పాట ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా ఒక పెద్ద సంచలనంగా మారింది. విడుదలైన కేవలం ఒక నెలలోనే.. ఒక్క తెలుగు వెర్షన్‌లోనే 100 మిలియన్ల వ్యూస్‌ను దాటగా.. ఐదు భాషల్లో కలిపి మొత్తం 150 మిలియన్లకు పైగా వ్యూస్‌ను సాధించింది. ఏఆర్ రెహమాన్ స్వరపరిచిన ఈ పాటలోని పవర్ ఫుల్ బీట్స్, ఆకట్టుకునే రిథమ్ అన్ని వర్గాల ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. రామ్ చరణ్ అదిరిపోయే డ్యాన్స్ మూమెంట్స్, పవర్ ఫుల్ స్క్రీన్ ప్రెజెన్స్ సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారాయి. లెక్కలేనన్ని రీల్స్, ఫ్యాన్ ఎడిట్‌లతో అలరిస్తోంది. దర్శకుడు బుచ్చిబాబు సానా చూపించిన స్టైలిష్ విజువల్స్, ప్రతి ఫ్రేమ్‌లో కనిపించే గ్రాండియర్ ఈ పాటకు మరింత ప్లస్ అయ్యాయి. భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మిస్తున్నారు. జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివ రాజ్‌కుమార్ కీలక పాత్రలో కనిపించనున్నారు.

# 'మిస్టీరియస్' క్లైమాక్స్ గురించే చర్చ



'మిస్టీరియస్' సినిమాను రెగ్యులర్ ఫార్మాట్‌తో కాకుండా.. విభిన్నమైన పాయింట్‌తో తెరకెక్కించామని తెలిపారు ఆ చిత్ర దర్శకుడు మహి కోమటిరెడ్డి. ఈ సినిమాలో క్రైమ్‌తో పాటు లవ్, క్రష్ ఉంటాయని.. థ్రిల్లింగ్ అంశాలు పుష్కలంగా ఉంటాయని.. ప్రేక్షకులు తప్పకుండా ఎంటర్‌టైన్ అవుతారని తెలిపారు. ఇప్పటి వరకు ఇలాంటి థ్రిల్లింగ్ అంశాలను ఏ సినిమాలోనూ చూపించలేదన్నారు. కిల్లర్ ఎవరు అనేది చివరి వరకు సస్పెన్స్‌గానే సాగుతుందని.. ఇక క్లైమాక్స్ ఎపిసోడ్ అయితే ఎవరూ ఊహించని విధమైన ఓ ట్విస్ట్‌తో సస్పెన్స్ ప్లస్ థ్రిల్లింగ్‌గా ఉంటుందన్నారు. సినిమా అయిపోయక అందరూ ఆ క్లైమాక్స్ ఎపిసోడ్ గురించి మాట్లాడుకునేలా ఉండబోతుందని చెప్పారు. థ్రిలర్ మూవీస్ అంటే.. పాటలు పెద్దగా ఎక్స్‌పెక్ట్ చేయకపోవచ్చు కానీ తమ సినిమాలో కథను బట్టి మూడు పాటలు పెట్టడం జరిగిందన్నారు. ఈ మూడు పాటలు కూడా సరిగ్గా సరిపోయాయని.. ప్రేక్షకుడు మొత్తం క్రైమ్ సినిమానే చూస్తున్నాడు అనే ఫీల్ రాకుండా.. ప్రేక్షకుడు డిస్టర్బ్ అవ్వకుండా.. మధ్యలో వచ్చే పాటలు కూడా మంచి కిక్ ఇచ్చేలా ఉంటాయన్నారు. ఆ పాటలకు తమ సంగీత దర్శకుడు ఎంఎల్ రాజా ఛాట్ బస్టర్ మ్యూజిక్ అందించారన్న ఆయన.. పోలీసుల గొప్పదనం చెప్పేలా రూపొందించిన 'అడుగు అడుగునా' సాంగ్‌ను నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్‌తో రిలీజ్ చేయించామన్నారు. ఆ

# కమర్షియల్ అంశాలతో 'దండోరా'



'దండోరా' అన్ని రకాల కమర్షియల్ అంశాలతో కూడిన అద్భుతమైన చిత్రం అన్నారు నటుడు శివాజీ. లౌక్య ఎంటర్‌టైన్‌మెంట్స్ అధినేత రవీంద్ర బెనర్జీ ముప్పానేని నిర్మించిన సినిమాకు మురళీ కాంత్ దర్శకత్వం వహించారు. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరా ముఖ్యపాత్రలు పోషించారు. డిసెంబర్ 25న చిత్రం రిలీజ్ కాబోతుండగా.. ఇందుకు సంబంధించిన ఆసక్తికర విషయాలను పంచుకున్నాడు శివాజీ. 'కోర్ట్' కంటే ముందుగానే ఈ సినిమాకు అడ్వాన్స్ తీసుకున్నానన్న ఆయన..ఇందులో తన పాత్ర చాలా కొత్తగా ఉంటుందన్నాడు. అసలు ఈ పాత్రలో శివాజీ మంచోడా? చెడ్డోడా? అని చూసే ప్రేక్షకుడికి సరిగ్గా అర్థం కాదని..సినిమా చూసిన తరువాత ఆడియన్స్ తన పాత్ర గురించి చెప్పాలన్నాడు. ఇక ఈ చిత్రంలో తాను వ్యవసాయదారుడిగా కనిపిస్తానని.. అయితే ఈ చిత్రంలోని అన్ని కారెక్టర్స్ తన చుట్టూనే తిరుగుతాయన్నాడు. అంత ఇంపార్టెన్స్ ఉన్న పాత్ర అని.. ఇలాంటి చిత్రాలు, కథలు, పాత్రలు చాలా అరుదుగా వస్తుంటాయన్నాడు. 'దండోరా' పూర్తిగా సందేశాత్మక చిత్రం కాదని.. అన్ని రకాల కమర్షియల్ అంశాలను జోడించి తెరకెక్కించిన అద్భుతమైన సినిమా అన్నాడు. ఇందులో గొప్ప స్క్రీన్ ప్లే ఉంటుందని.. మూవీ చాలా నేచురల్‌గా ఉంటుందన్నాడు.

# అంచనాలు పెంచేసిన '45 ది మూవీ'



కరుణాడ చక్రవర్తి శివ రాజ్ కుమార్, రియల్ స్టార్ ఉపేంద్ర, రాజ్ బి శెట్టి వంటి స్టార్‌లతో అర్జున్ జన్య తెరకెక్కించిన చిత్రం '45 ది మూవీ'. ఈ చిత్రాన్ని సూరజ్ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద శ్రీమతి ఉమా రమేష్ రెడ్డి, ఎం రమేష్ రెడ్డి భారీ ఎత్తున నిర్మించారు.

ఇప్పటి వరకు '45 ది మూవీ' నుంచి వచ్చిన పోస్టర్, గ్లింప్స్ అన్నీ కూడా ఆడియెన్స్‌లో భారీ అంచనాల్ని పెంచేశాయి. ఇక తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. జనవరి 1న ఈ సినిమాను గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతున్నట్టుగా తెలిపారు. ఇక '45 ది మూవీ' ట్రైలర్ చూస్తే మాత్రం కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లినట్టుగా కనిపిస్తోంది. కొత్త రకమైన ఆయుధాలు, బాణాలతో దాడి, బుల్లెట్ల వర్షం, కొత్తగా క్రియేట్ చేసిన ద్విచక్ర వాహనం ఇలా అన్నీ డిఫరెంట్‌గానే కనిపిస్తున్నాయి. ఓ వైపు యుద్ధ సన్నివేశాలు, డిఫరెంట్ బ్యాక్ డ్రాప్ కనిపిస్తూనే.. ప్రజెంట్ ట్రెండ్‌లోని సీన్లు కూడా చూపించారు.

ఇక ఇందులో శివన్న లుక్స్, అప్పియరెన్స్ అదిరిపోయాయి. ఇక ఉపేంద్ర యాక్షన్, డైలాగ్ డెలివరీ అందరినీ ఆకట్టుకునేలా ఉన్నాయి. రాజ్ బి శెట్టి, మొట్టా రాజేంద్రన్ కాంబో అదిరిపోయేలా ఉంది. ఈ సినిమాకు డాక్టర్ కె రవి వర్మ, జాలీ బాస్టియన్, డిఫరెంట్ డానీ చేతన్ డిసౌజా వంటి వారు పోరాట సన్నివేశాల్ని కంపోజ్ చేశారు. అనిల్ కుమార్ మాటల్ని అందించగా.. ఈ మూవీకి సత్య హెగ్డే కెమెరామెన్‌గా, కె.ఎం. ప్రకాష్ ఎడిటర్‌గా పని చేశారు.

# 'గుర్రం పాపిరెడ్డి'పై బ్రహ్మానందం సెన్సేషనల్ కామెంట్స్



'గుర్రం పాపిరెడ్డి' లాంటి కొత్త తరహా సినిమాలను ప్రేక్షకులు ఆదరించి సపోర్ట్ చేయాలన్నారు లెజెండరీ కమెడియన్ బ్రహ్మానందం. ప్రీరిలీజ్ ప్రెస్‌మీట్‌కు హాజరైన ఆయన..'ఈ సినిమాలో నేను ఇంపార్టెంట్ రోల్ చేశాను. కథను ప్రేక్షకులకు తెలియజేసే జడ్జి పాత్రలో నటించాను. ఇదొక డిఫరెంట్ స్టోరీ. ఈ చిత్రాన్ని ఇప్పటి ప్రేక్షకులకు నచ్చేలా కొత్త పద్ధతిలో దర్శకుడు మురళీ మనోహర్ తెరకెక్కించాడు. యోగి బాబు పాత్ర స్పెషల్ అట్రాక్షన్‌గా ఉంటుంది. అతనితో నాకు కాంబినేషన్ సీన్స్ ఉండవు కానీ యోగిబాబు ఈ మూవీలో హిలేరియస్ కామెడీ చేశాడు. జీవన్ కుమార్, రాజ్ కుమార్ కసిరెడ్డి, వశీధర్ కోసిగి తమ పాత్రల్లో బాగా నటించారు. దర్శకుడు వారితో అలా పర్ఫార్మ్ చేయించారు. నేను సెట్‌లో ఉన్నప్పుడు హీరో హీరోయిన్స్ ఓల్డ్ గెటప్‌లో వచ్చి కలిశారు. ఎవరో బయటవారు షూటింగ్ చూసేందుకు వచ్చారని అనుకున్నా. ఇలా డిఫరెంట్ గెటప్స్‌లో హీరో నరేష్, హీరోయిన్ ఫరియా ఆకట్టుకుంటారు. ప్రొడ్యూసర్స్ సినిమా బాగా వచ్చేలా రాజీ పడకుండా నిర్మించారు. ఈ నెల 19న 'గుర్రం పాపిరెడ్డి' రిలీజ్ అవుతోంది. కొత్త వాళ్లు చేసిన ఇలాంటి చిత్రాలను ఆదరిస్తే ఇండస్ట్రీ బాగుంటుంది. మరిన్ని మంచి చిత్రాలు వారు చేసే అవకాశం కలుగుతుంది' అని సూచించారు. కాగా నరేష్ అగస్త్య, ఫరియా అబ్దుల్లా జంటగా నటించిన ఈ చిత్రాన్ని డా. సంధ్య గోలీ సమర్పణలో ప్రొడ్యూసర్స్ వేణు సద్ది, అమర్ బురా, జయకాంత్ (బాబీ) నిర్మించారు.

## స్టేజ్‌పై కన్నీళ్లు పెట్టుకున్న
# స్టార్ హీరో



బాలీవుడ్ స్టార్స్ సన్నీ డియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దొసాంజ్ కీలక పాత్రలో నటిస్తున్న మూవీ 'బోర్డర్-2'. ఇందులో సోనమ్ బజ్వా హీరోయిన్‌గా నటిస్తుండగా..ఈ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ 'బోర్డర్'కు సీక్వెల్‌గా రాబోతుంది. అయితే తొలిపార్ట్ జెపి దత్తా తెరకెక్కించగా.. సెకండ్ పార్ట్‌ను అనురాగ్ సింగ్ తీశారు. ఈ మూవీ 1971లో జరిగిన ఇండో-పాక్ యుద్ధం నేపథ్య కథతోని తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 23న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజాగా, మూవీ మేకర్స్ విజయ దివస్ సందర్భంగా 'బోర్డర్-2' టీజర్‌ను రిలీజ్ చేశారు. ఇక ఈ ఈవెంట్‌లో పాల్గొన్న స్టార్ హీరో సన్నీ డియోల్ స్టేజ్‌పై ఎమోషనల్ అయ్యారు. తన తండ్రి, బాలీవుడ్ దిగ్గజ నటుడు ధర్మేంద్ర మరణం తర్వాత పబ్లిక్‌లో కనిపించిన ఆయన స్టేజ్‌పై మాట్లాడుతూ భావోద్వేగానికి గురయ్యాడు. నవంబర్ 24న, 2025న ధర్మేంద్ర శ్వాసకోశ సమస్యలతో ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. ఆ తర్వాత నుంచి సన్నీ డియోల్ బయటకు రాకుండా ఉన్నారు. ఇక ఈ క్రమంలోనే.. 'బోర్డర్-2' టీజర్ లాంచ్ చేయగా.. ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. కానీ మాట్లాడుతుండగా.. మధ్యలో తన తండ్రిని గుర్తు చేసుకున్న ఆయన చిన్న పిల్లాడిలా ఏడ్చేసి అందరినీ ఆశ్చర్యానికి గురి చేశాడు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. అది చూసిన వారంతా ఆయనకు ధైర్యం చెబుతున్నారు.

## ఇది చూశాక నాకు
# మాటలు రావడం లేదు

బాలీవుడ్ హీరో రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో నటించిన 'ధురంధర్' మూవీ



బాక్సాఫీసు వద్ద సంచలనం సృష్టిస్తోంది. అంతేకాకుండా కాసుల వర్షం కురిపిస్తోంది. ఈ సినిమా సినీ ప్రముఖుల చేత ప్రశంసలు పొందుతోంది. ఇప్పటికే ఐకాన్ స్టార్ వంటి స్టార్స్ 'ధురంధర్'ని ఆకాశానికెత్తేశారు. తాజాగా, సూపర్ స్టార్‌తో నటించిన ఫుల్ పాపులారిటీ తెచ్చుకున్న ప్రీతీ జింటా ట్విట్టర్‌లో ఓ పోస్ట్ పెట్టింది. 'ధురంధర్' చూసిన ఆమె భావోద్వేగానికి గురైంది. "ఈ రోజు చాలా సరదాగా గడిచింది. చాలా కాలం తర్వాత నేను ఒక్కదాన్ని థియేటర్‌లో సినిమా చూశాను. మధ్యాహ్నం షో హౌస్‌ఫుల్ అయింది. వావ్, అదొక అద్భుతమైన అనుభవం. చాలా కాలంగా నేను చూసిన ఉత్తమ చిత్రాలలో ఇది ఒకటి. సహజంగా, వాస్తవికంగా ఉంది. హృదయాన్ని హత్తుకునే, ఉత్కంఠభరితమైన సంగీతం చాలా నచ్చింది. అన్నింటికన్నా ఎక్కువగా ఆదిత్య ధర్ దర్శకత్వం చాలా నచ్చింది. చాలా కష్టమైన పని.. అయినా కూడా ఎంతో హృదయంతో చేశారు. ఇది కేవలం ఒక సినిమా కాదు. మన దేశాన్ని రక్షించడానికి ప్రమాదంలో నిలబడిన ప్రతి అజ్ఞాత పురుషుడు, మహిళ, దేశభక్తుడికి ఇది ఒక ప్రేమలేఖలాంటిది. మూడున్నర గంటలు కనురెప్ప పాటులో గడిచిపోయాయి. దీన్ని మళ్ళీ చూడటానికి సిద్ధంగా ఉన్నాను.

## రచయితగా కొత్త రూటులో
# టాలీవుడ్ హీరో?



ఎనర్జిటిక్ స్టార్ రామ్ డైలమాలో ఉన్నాడు. మాస్ కోసమని వారియర్ చేస్తే జనం తిప్పి కొట్టారు. క్రైమ్ థ్రిల్లర్ ట్రై చేద్దామని రెడ్ లో నటిస్తే పెద్దగా పట్టించుకోలేదు. ఇలా కాదు బోయపాటిని నమ్ముకుంటే తిరుగుండదని స్కంద చేస్తే అది కూడా వీటి దారే పట్టింది. సీక్వెల్ ట్రెండ్ నడుస్తోంది కదాని డబుల్ ఇస్మార్ట్ ట్రై చేస్తే దాని నష్టాల నుంచి కోలుకోవడానికి పూరి జగన్నాథ్ కు చాలా టైం పట్టింది. ఇవన్నీ ఒక ఎత్తు అయితే అందరూ బాగానే ఉందన్న ఆంధ్రకింగ్ తాలూకా బోల్తా కొట్టడం నిజంగా షాకే. తనకే కాదు ఇండస్ట్రీనే దీన్నో కేస్ స్టడీలా చూసే పరిస్థితి వచ్చింది. కనీసం బ్రేక్ ఈవెన్ కాకపోవడం ఎవరూ ఊహించనిది. ఈ సినిమా కోసం గీత రచయితగా మారిన రామ్ ఒక పాట రాసిన సంగతి తెలిసిందే. సాంగ్ బాగానే వెళ్ళింది కానీ లిరిక్స్ అయితే మరీ గొప్పగా లేవు. కాకపోతే ఒక నటుడు ఆ మాత్రం సాహిత్యం ఇవ్వడం గొప్ప విషయమే. ఇప్పుడీ పరిధి దాటి రామ్ స్వయంగా స్టోరీ రైటర్ కాబోతున్నాడని లేటెస్ట్ అప్డేట్. తనకు నచ్చేలా సూటయ్యేలా స్వంతంగా కథ రాసుకున్నాడట. పూర్తి సంతృప్తి కలిగాక అప్పుడు నిర్మాణ సంస్థ, దర్శకుడిని నిర్ణయించుకుంటాడని ఇన్ సైడ్ టాక్. ప్రస్తుతం ఒక కొత్త దర్శకుడితో హారర్ కామెడీ చేసే ఆలోచనలో ఉన్న రామ్ దానికి ఫైనల్ సిగ్నల్ ఇవ్వలేదు. ఓకే కాగానే అనౌన్స్ మెంట్ వస్తుందని వినికిడి. ఇలా హీరోలే కథలు రాసుకోవడం, స్క్రిప్ట్ లో పాలు పంచుకోవడం కొత్త కాదు. కిరణ్ అబ్బవరం ఆల్రెడీ ఈ జాబితాలో ఉన్నాడు. ఒకప్పుడు కృష్ణ, ఎన్టీఆర్ లాంటి లెజెండరీ స్టార్స్ కథలు రాసుకున్న దాఖలాలు చాలా ఉన్నాయి.

# పురాణిపేట ప్రజల స్పష్టమైన తీర్పు

## - సర్పంచ్‌గా సుమ, 10వ వార్డు సభ్యురాలిగా మమత ఘన విజయం
## - పురాణిపేట గ్రామ సర్వతోముఖాభివఅద్ధి దిశగా సమిష్టిగా కృషి చేస్తామని వెల్లడి



**భీంగల్ (ప్రశ్న న్యూస్)** నిజామాబాద్ జిల్లా, భీంగల్ మండలంలోని పురాణిపేట గ్రామంలో బుధవారం నిర్వహించిన మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో గ్రామ ప్రజలు స్పష్టమైన తీర్పు వెల్లడించారు. సర్పంచ్ పదవికి పోటీ చేసిన బుర్ర సుమ-దేవేందర్ తన సమీప అభ్యర్థిపై 207 ఓట్ల భారీ మెజార్టీతో ఘన విజయం సాధించారు.అలాగే 10వ వార్డు సభ్యురాలిగా గౌను గుర్తుతో పోటీ చేసిన పులింటి మమత-పెద్దులు తన సమీప అభ్యర్థిపై 22 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సర్పంచ్ బుర్ర సుమ-దేవేందర్ మాట్లాడుతూ, పురాణిపేట గ్రామ ప్రజలు తనపై ఉంచిన విశ్వాసానికి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివఅద్ధే తన ప్రధాన లక్ష్యమని, అందరినీ కలుపుకొని పారదర్శకంగా పాలన సాగిస్తానని తెలిపారు. గ్రామంలో మౌళిక సదుపాయాల కల్పనతో పాటు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.అలాగే అనంతరం 10వ వార్డు సభ్యురాలిగా గెలుపొందిన పులింటి మమతాపెద్దులు మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. వార్డు పరిధిలోని సమస్యలను ప్రాధాన్యతగా తీసుకుని పరిష్కారానికి కృషి చేస్తానని, సర్పంచ్‌తో సమన్వయంతో పనిచేస్తూ పురాణిపేట గ్రామ అభివఅద్ధికి తన వంతు సహకారం అందిస్తానని



తెలిపారు.ఎన్నికల ఫలితాల నేపథ్యంలో గ్రామంలో నాయకులు, కార్యకర్తలు సంబరాలు నిర్వహిస్తూ నూతన ప్రజాప్రతినిధులకు శుభాకాంక్షలు తెలిపారు

# పంచాయతీ తుదిపోరు







నిజామాబాద్(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లాలో మూడవ (తుది) విడత గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఉదయం 7.00 గంటలకు ప్రశాంతంగా ప్రారంభమయ్యింది. ఓటు హక్కు వినియోగించుకునేందుకు పోలింగ్ కేంద్రాల వద్ద ఉదయం నుండే ఓటర్లు బారులు తీరారు. చలి ప్రభావాన్ని లెక్క చేయకుండా ఓటర్లు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటారు. ఉదయం 9.00 గంటల సమయానికే 23.35 శాతం సగటు పోలింగ్ నమోదు అయ్యింది. ఉదయం 11 గంటల సమయానికి 54.69 శాతం పోలింగ్ నమోదయ్యిందని, మధ్యాహ్నం ఒంటి గంట వరకు జరిగిన ఓటింగ్ కు సంబంధించి 74.36 శాతం పోలింగ్ నమోదయ్యిందని అధికారులు తెలిపారు.జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. ఎన్నికల పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. ఓటింగ్ సందర్భంగా పోలింగ్ కేంద్రాల వద్ద గట్టి భద్రతా ఏర్పాట్లు చేశారు.ఆర్మూర్ శాసన సభ్యులు పైడి రాకేష్ రెడ్డి అంకాపూర్ జెడ్పీ హైస్కూల్ లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కును వినియోగించుకున్నారు.బాల్కొండ శాసన సభ్యులు వేముల ప్రశాంత్ రెడ్డి వేల్పూర్ లోని పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నారు.

### నిజామాబాద్ లో ప్రశాంతంగా ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్

నిజామాబాద్ జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ప్రశాంతంగా ముగిసింది. మూడు విడతలలోనూ ఎన్నికలు సజావుగా కొనసాగాయని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి బాల్కొండ, అంకాపూర్ పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఓటింగ్ తీరును, పోలింగ్ ఏర్పాట్లను పరిశీలించారు. హెల్ప్ డెస్క్ లు, మెడికల్ క్యాంపు, ఇతర అన్ని సదుపాయాలు అందుబాటులో ఉన్నాయా లేదా అని తనిఖీ చేశారు. కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్మూర్, బాల్కొండ, భీమ్గల్, డొంకేశ్వర్, కమ్మర్పల్లి, మెండోరా, మోర్తాడ్, ముప్కాల్, నందిపేట్, వేల్పూర్, ఏర్గట్ల మండలాల పరిధిలో ఓటింగ్ నిర్వహణ కోసం అధికార యంత్రాంగం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మూడవ విడతలో మొత్తం 165 సర్పంచ్ స్థానాలకు గాను, నామినేషన్ల ఉపసంహరణ నాటికే 19 స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. దీంతో మిగిలిన 146 సర్పంచ్ స్థానాలకు ఎన్నికలు నిర్వహించారు. అదేవిధంగా మొత్తం 1620 వార్డు స్థానాలకు గాను 490 వార్డు స్థానాలు ఏకగ్రీవం అయ్యాయి. వీటిని మినహాయిస్తూ, 1130 వార్డు స్థానాలకు ఎన్నికలు జరిగాయి. 1490 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, భారీగా ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా అధికారులు ఎక్కడికక్కడ ఓటింగ్ ఆవశ్యకతను వివరిస్తూ వివిధ మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, ఫొటోలతో కూడిన ఓటరు స్లిప్పులను పంపిణీ చేయడం, బీ.ఎల్.ఓలతో హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేసి ఓటర్లకు వారి ఓటు ఏ పోలింగ్ కేంద్రం పరిధిలో ఉంది అనే విషయాన్ని తెలియజేసేలా చర్యలు తీసుకోవడంతో ఓటర్లు తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓటరు ఐ.డీ కార్డు లేని పక్షంలో ఎన్నికల సంఘం ధఅవీకరించిన 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదైనా ఒక దానిని చూపించి ఓటు వేయవచ్చని విస్తృత ప్రచారం చేయడం సత్ఫలితాలు ఇచ్చిందని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి తెలిపారు. మూడు విడతలలోనూ పోలింగ్ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఓటింగ్ ప్రక్రియ సజావుగా జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకున్నారని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలతో బందోబస్తు ఏర్పాటు చేయించామని, వెబ్ క్యాస్టింగ్ జరిపించామని, మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ తీరును నిశితంగా పరిశీలన చేశారని అన్నారు. కలెక్టరేట్ నుండి కూడా ఆయా పోలింగ్ కేంద్రాలలో వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఓటింగ్ తీరును, స్థానిక పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించడం జరిగిందన్నారు. మద్యాహ్నం ఒంటి గంట వరకు పోలింగ్ ప్రక్రియ కొనసాగగా, నిర్ణీత సమయం లోపు క్యూ లైన్లలో నిలుచున్న వారికి కూడా ఎన్నికల సంఘం నిబంధనలకు అనుగుణంగా ఓటు వేసే అవకాశం కల్పించామని అన్నారు. మద్యాహ్నం 2.00 గంటల నుండి కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఓట్ల లెక్కింపును చేపట్టి ఫలితాలను వెల్లడించేలా విస్తృత చర్యలు చేపట్టామన్నారు. కౌంటింగ్ సందర్భంగా ఏ చిన్న తప్పిదానికి సైతం తావులేకుండా జాగ్రత్తగా ఓట్ల లెక్కింపు జరపాలని కలెక్టర్ అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. కాగా, ఎన్నికల సాధారణ పరిశీలకులు శ్యాంప్రసాద్ లాల్ సైతం పోలింగ్ కేంద్రాలను విస్తృతంగా సందర్శిస్తూ ఓటింగ్ తీరుతెన్నులను పరిశీలన జరిపారు. భీంగల్, బడా భీంగల్, రామన్నపేట్, మోర్తాడ్, కమ్మర్పల్లి, అంకాపూర్, ముప్కాల్, బాల్కొండ తదితర పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించారు. మూడవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికలలో తుది పోలింగ్ 76.45 శాతంగా నమోదు అయ్యిందని అధికారులు తెలిపారు.

# మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నాం

## - డిప్యూటీ కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి నేతలు

**మేడ్చల్( ప్రశ్న న్యూస్)** మేడ్చల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసి లో విలీనం చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామంటూ మేడ్చల్ మున్సిపల్ బీజేపీ అధ్యక్షురాలు జెల్లీ శైలజ హరినాథ్ ఆధ్వర్యం లో మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ ను కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ మేడ్చల్ మున్సిపాలిటీ చాలా వెనుకబడిన ప్రాంతం, ఇక్కడ గత మున్సిపాలిటీ ఏర్పడిఅభివఅద్ధి పనులు చేయలేదు,అభివఅద్ధికి వెనుకబడింది, విలీనం చేయడం వల్ల అభివఅద్ధి ఆగి పోతుందని అని విచారం వ్యక్తంచేశారు..మేడ్చల్ ప్రాంతంలోఇంకాచాలా చోట్ల వ్యవ సాయం మీద ఆధారపడే వారు చాలామంది ఉన్నారనౌకార్మికులు, కర్షకులు,నిత్య కార్మికులు, కూలీలు, వెనుక బడిన వారు ఉన్నారు.

అని విలీనం వల్ల అందరికి అన్యాయం జరుగుతోంది అని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ ఆర్ ఆర్ కు బయట ఉన్న ప్రాంతాలు ప్రజల అభిప్రాయం తీసుకోకుండా ఏవిందంగా జిహెచ్ఎంసిలో లో విలీనం చేస్తారు అని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ రూరల్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షులు పాతూరి ప్రభాకర్ రెడ్డి,బీజెవైఎం రాష్ట్ర నాయకులు రాగం అర్జున్,టెలి కమ్యూనికేషన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు భట్టు నాగేశ్వర్ రావు,మేడ్చల్ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి జాకట ప్రేమ్ దాస్ ,బీజెవైఎం జిల్లా నాయకులు బజ్జ రాఘవ రెడ్డి,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి సీనియర్ నాయకులు థాత్రిక లక్ష్మణ్ వంజరి,చేర్వుకొమ్ము శ్రీనివాస్ గౌడ్,రామన్నగారి శ్రీనివాస్ గౌడ్,మేడ్చల్ మున్సిపాలిటీ బిజెపి ఉపాధ్యక్షులు మైసరి రాజు




వంజరి,సర్వేశ్వర రెడ్డి,కార్యదర్శులు బండి విష్ణు గౌడ్,భక్క సురేందర్ రెడ్డి,సత్యనారాయణ రెడ్డి,కార్యవర్గ సభ్యులు దోసడి రామచంద్ర రెడ్డి,హరిబాబు రెడ్డి,సాకారబోయిన వెంకటేష్,దగ్గు రాజు,మేడ్చల్ మున్సిపాలిటీ బీ.జె.వై.ఎం నాయకులు గౌలికర్ మహేష్,అవినాష్ చారీ,నాయకులు ఎన్.ఎస్.గౌడ్,రతన్ రాథోడ్,ఈశ్వర్ కురుమ,బజ్జ వంశీధర్ రెడ్డి,శ్రీపాల్ రెడ్డి,జాకట బాబు రాజు,మామిళ్ళ నర్సింగ్ రావు రజక,కిష్టాపూర్ అర్జున్,గోపు నాగరాజు తదితరులు పాల్గన్నారు.

# మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: శ్రీవాణి చౌదరి



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** మహిళలు రాజకీయంగా ఆర్థికంగా అన్ని రంగాల్లో ముందుండాలని హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర మహిళా విభాగం డైరెక్టర్ శ్రీవాణి చౌదరి అన్నారు. హెడ్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ డైరెక్టర్ గా నియమితులైన సందర్భంగా భాగ్యనగర్ మహిళా సంఘం తరపున అధ్యక్షురాలు ఉప్పల నిర్మల, సెక్రెటరీ ప్రశాంతి గుప్త ఆధ్వర్యంలో శ్రీవాణి చౌదరి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు అభివఅద్ధి చెందినప్పుడే సమాజంలో మనకు గుర్తింపు ఉంటుందని, రాజకీయంగా మహిళలు ముందుండాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళలకు రాజకీయంగా సమాన పదవులు ఇవ్వాలని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో భారతమ్మ, చికోటి సరోజ, బ్రహ్మలక్ష్మి, నాగలక్ష్మి, పావని తదితరులు పాల్గన్నారు.

# గుండ్ల పోచంపల్లిలో రెండు డివిజన్లుగా ఏర్పాటు చేయాలి

## - మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి వినతి

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ జిల్లా గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి పరిధిలో రెండు డివిజన్లు ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి కోరారు. ఈ మేరకు గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయ పరిధిలో గుండ్ల పోచంపల్లి డివిజన్ గా ఒక్కటి మాత్రమే ఏర్పడిన విషయం తెలిసిందే. గతంలో చివరి క్షణంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీలో గౌడవెల్లి మునీరాబాద్ గ్రామపంచాయతీలు విలీనం కావడం వలన గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి కార్యాలయం పరిధిలో ఒక్క డివిజన్ మాత్రమే ఏర్పడిందని




అమరం జైపాల్ రెడ్డి తెలిపారు. గతంలో గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటీకి అన్ని గ్రామాలు కలిపి 30 కిలోమీటర్ల విస్తీర్ణంలో లోనే ఉండేది అని, కానీ రెండు గ్రామాల విలీనంతో 45 కిలోమీటర్ల విస్తీర్ణం పరిధి పెరిగిందని తెలిపారు. దీంతో వార్డు నెంబర్ 299 వార్డ్ గా గుండ్ల పోచంపల్లి ని జీవోను విడుదల చేశారని తెలిపారు. ఈ వార్డులను కేవలం ఔటర్ రింగ్ రోడ్డు లోపల వచ్చే గ్రామాలతో కలిపి గ్రామాలు చాలా ఉన్నందున వీటిని విభజించి 2 ఎలక్షన్ వార్డులుగా ఏర్పాటు చేయాలని కోరారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్నా గౌడ వెల్లి, సుతారిగూడ ల ను మేడ్చల్ వార్డులో విలీనం చేయాలని కోరారు. అంతేకాకుండా ఈ రెండు గ్రామాలకు మేడ్చల్ వార్డే దగ్గర ఉంటుందని, అలాకాకుండా ఈ రెండు గ్రామాలను గుండ్ల పోచంపల్లి వార్డులో కలపడం అన్యాయమని పేర్కొన్నారు. పరిపాలన అనేది దగ్గరగా ఉంటే అభివఅద్ధి అనేది వేగంగా జరుగుతుందని, అక్కడి ప్రజలకు ఇబ్బంది ఏర్పడదని, చాలా సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. ఈ రెండు గ్రామాలను మేడ్చల్ వార్డులోనే కలపాలని అమరం జైపాల్ రెడ్డి కోరారు. ఔటర్ రింగ్ రోడ్డ బయట ఉన్న మరో గ్రామమైన మునిరాబాద్ ను కిష్టాపూర్ డివిజన్లో కలిపి గుండ్ల పోచంపల్లి జిహెచ్ఎంసి లో 2 డివిజన్లుగా ఏర్పాటు చేయాలని మాజీ కౌన్సిలర్ అమరం జైపాల్ రెడ్డి కోరారు.

# బూరుగుపల్లి సర్పంచ్‌కు ఘన సన్మానం

**బోయినిపల్లి (ప్రశ్న న్యూస్)** రాజన్న సిరిసిల్ల జిల్లా,బోయినిపల్లి మండలం, బూరుగుపల్లి గ్రామంలో ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా బూరుగుపల్లి గ్రామ సర్పంచ్‌గా ఘన విజయం సాధించిన పెంచాల సౌమ్య %-% మహేష్ దంపతులను బీజేపీ నాయకులు సూదుల సాయి అక్షిత్ బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధికి కృషి చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకోవాలని ఆకాంక్షించారు. ప్రజల మద్దతుతో సాధించిన ఈ విజయాన్ని గ్రామ అభివృద్ధికి ఉపయోగించుకుంటామని సర్పంచ్ సౌమ్య - మహేష్ దంపతులు ఈ సందర్భంగా తెలిపారు.



# ఘనంగా గుంటుక శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు



**కాప్రా(ప్రశ్న న్యూస్)** కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుంటుక శేఖర్ రెడ్డి జన్మదిన వేడుకలు ఈసీఎల్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తన అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన వేడుకల్లో ఉద్యమకారులు నందికొండ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు నెమలికొండ సునీల్ రెడ్డి, ఎస్కే ఖయ్యూం తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# అక్రమ నిర్మాణాలపై చర్యలు ఉండవా.?

## డీసీపీ కృష్ణమోహన్ కనుసైగల్లో జోరుగా అక్రమ నిర్మాణాలు

- నేను రిపోర్టర్‌ని అంటూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న ఓ ప్రబుద్ధుడు
- చర్యలు తీసుకోవడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పూర్తిగా విఫలం
- నోటీసులు ఇచ్చి కూల్చివేతలు, సీజ్ చేయకుండా వదిలివేయడం లంచాలు తీసుకున్నందుకా.?
- ప్రజాప్రతినిధులు టౌన్ ప్లానింగ్ అధికారుల పేరుతో అక్రమ నిర్మాణాలు
- కాప్రా సర్కిల్ పరిధిలో జోరుగా అక్రమ నిర్మాణాలు సీజ్ ఎప్పుడు జరిగేను



కాప్రా (ప్రశ్న న్యూస్) కాప్రా సర్కిల్ పరిధిలో డిప్యూటీ సిటీ ప్లానర్ కృష్ణమోహన్ కనుసైగల్లో అక్రమ నిర్మాణాలు, అక్రమ షెడ్లు జోరు సాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారులను కొంతమంది నాయకులు లంచాలు ఇచ్చి స్థానిక ప్రజాప్రతినిధుల మద్దతుతో జోరుగా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని ఫిర్యాదులు చేసిన డిప్యూటీ కమిషనర్ జగన్, టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. కాప్రా సర్కిల్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు, షెడ్ల కు రాజకీయ నాయకులు ప్రజాప్రతినిధుల మద్దతు ఉందంటూ ఫిర్యాదుదారులను, అధికారులు భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అధికారులు కూడా అవినీతికి పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోకుండా వాళ్ల కు వత్తాసు పలుకుతున్న రాజకీయ నాయకుల ప్రజాప్రతినిధుల పేరు చెప్పి వసూళ్లు చేయడం కాప్రా సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది.

### డిప్యూటీ కమిషనర్, డీసీపీ లు అక్రమ నిర్మాణం ప్రోత్సహించడమేనా.?

కాప్రా సర్కిల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలు, షెడ్ల పై డిప్యూటీ కమిషనర్ జగన్, ఏసిపి కృష్ణమోహన్ నిర్లక్ష్యం వహిస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణదారులకు పరోక్షంగా మద్దతు ఇస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఫిర్యాదులు చేస్తే చర్యలు తీసుకోవడం లేదని కోర్టును ఆశ్రయిస్తే తప్ప అధికారులు స్పందించడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. మరి ప్రభుత్వాన్ని నియమ నిబంధనలు ఎందుకో అధికారులకే తెలియాలి. భవనాల అనుమతి పత్రాలను ఎవరికి కూడా



అధికారులు ఇవ్వకుండా తమ అవినీతిని కప్పిపుచ్చుకోవడం, వీఐపీల రికమండేషన్లు అంటూ అక్రమ నిర్మాణాల వద్ద భారీగా లంచాలు తీసుకుంటున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి మరి ఇదంతా చూస్తున్నా ఉన్నతాధికారులు సైతం చర్యలు తీసుకోకపోవడం ఎంతవరకు సమంజసమో.

### అనుమతులకు విరుద్ధంగా అక్రమ షెడ్లు నిర్మాణాలు..

రెండు, మూడు అంతస్తులకు అనుమతులు తీసుకొని అక్రమ అంతస్తులు, అక్రమ షెడ్లు నిర్మాణాలు చేయడం కాప్రా సర్కిల్ పరిధిలో సర్వసాధారణంగా మారింది. చర్లపల్లి డివిజన్ రెడ్డి కాలనీలో అక్రమ



నిర్మాణం. చర్లపల్లి డివిజన్ ద్వారకపురి కాలనీలో అక్రమ నిర్మాణం. ఈసీ నగర్లో అక్రమ నిర్మాణం. పెద్ద చర్లపల్లిలో అక్రమ నిర్మాణం. రాధిక



థియేటర్ ముందు రహదారిపై భారీ షెడ్ ఇలా ఏసిపి కృష్ణమోహన్ లంచాల దాహానికి అక్రమ షెడ్లు, అక్రమ నిర్మాణాలు భారీగా వేరుస్తున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ విధులు నిర్వహించే చైన్ మెన్ శ్రీధర్ పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని దానితో పాటు న్యాక్ ఇంజనీర్ ధర్మతేజ చైన్ మెన్ ఏకమై అందిన కాడికి దండుకొని ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అధికారులు నోటీసులు పూర్తిగా జారీచేసి కూల్చి వేయడానికి సిద్ధంగా ఉండి కూడా కూల్చివేయకపోవడం వెనక లంచాలే కారణమన్న ఆరోపణలు ఉన్నాయి. అక్రమ నిర్మాణదారులు డబ్బు పలుకుబడిని ఉపయోగించి అధికారులకు లంచాలు ఇచ్చి నిర్మాణం కొనసాగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. రహదారిపై అక్రమ సెల్లార్ అక్రమ అంతస్తులతో ఎలాంటి అనుమతులు లేకుండా కమర్షియల్ షెడ్ల నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోవలసిన ఏసీపీ కృష్ణ మోహన్, సెక్షన్ ఆఫీసర్ స్థానిక కార్పొరేటర్ పేరు చెప్పి మౌనంగా ఉండడం పలు అనుమానాలు తావిస్తుంది. కాప్రా సర్కిల్ పరిధిలో కార్పొరేటర్లు అక్రమ నిర్మాణాల దందా జోరుగా చేస్తున్నారని ప్రతి అక్రమ నిర్మాణం వెనుక కార్పొరేటర్



హస్తము ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కాప్రా సర్కిల్ పరిధిలో ఉన్న కార్పొరేటర్లు ప్రజల సమస్యలు తీర్చడం పక్కనపెట్టి అక్రమ నిర్మానాలు చేయించి సొమ్ము చేసుకోవడమే ఆనయవాయితీగా పెట్టుకున్నారా.? మరి ఇలాంటి అవినీతి కార్పొరేటర్ లను ఎందుకు ప్రజలు ఎన్నుకుంటున్నారో అర్థం కాని పరిస్థితి నెలకొన్నది. ఇప్పటికైన ఎల్బీనగర్ జోనల్ కమిషనర్, కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు, డిప్యూటీ, జోనల్ కమిషనర్లు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలపై, అక్రమ షెడ్లపై చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



# రహదారులపై భారీ అక్రమ నిర్మాణాలు : మంత్రి వినోద్

- నోటీసులు ఇచ్చిన చర్యలు మరవడం ఎందుకో.?
- సికింద్రాబాద్ సర్కిల్ అంటేనే అక్రమ నిర్మాణాలకు కేరాఫ్ అడ్రస్
- అక్రమ నిర్మాణాల వెనుక ప్రజాప్రతినిధుల అస్తమంటున్నా అధికారులు
- ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టడమే అధికారుల లక్ష్యంగా మార్చుకున్న వైనం
- ఉన్నత అధికారుల పర్యవేక్షణ పూర్తిగా శూన్యం

తార్నాక (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ సర్కిల్లో ఎక్కడ చూసినా అక్రమ నిర్మాణాలే దర్శనమిస్తున్నాయి అసలు మున్సిపల్ చట్టం ఉందా అన్నట్లు చూసిన ప్రజలు ముక్కున వేలు వేసుకుంటున్నారని సామాజిక కార్యకర్త మంత్రి వినోద్ పేర్కొన్నారు. అవినీతి అక్రమాలకు కేరాఫ్ అడ్రస్ గా మారిన సికింద్రాబాద్ సర్కిల్ పరిధిలో ఉన్న డివిజన్లో జోరుగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయని అక్రమ నిర్మాణదారులను రక్షించడానికి

సీతాఫలమండి బ్రిడ్జి పక్కన భారీ అక్రమ నిర్మాణం




కోర్టు స్టే తీసుకోవాలని మున్సిపల్ అధికారులు, సిబ్బంది సూచనలు సలహాలు ఇస్తున్నారన్న ఆయన ఆరోపించారు. దానితో కాలనీ బస్తీలతోపాటు రహదారులపై అక్రమ నిర్మాణాలు చేసేవారు ఇలా మున్సిపల్ చట్టాన్ని సవాల్ చేస్తూ కోర్టు స్టే తీసుకువచ్చి అక్రమ నిర్మాణాలు చేయడం ఏమిటని కోర్టును తప్పుదోవ పట్టించడంతోపాటు ప్రభుత్వానికే పంగనామాలు పెడుతున్నారని ఇందుకు కారణం టౌన్ ప్లానింగ్ అధికారులని మంత్రి వినోద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. లాలాపేట రహదారిలో భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే చర్యలు తీసుకోకుండా కోర్టు స్టే తీసుకొచ్చుకోండి అని అధికారులు చెప్పడం ఏమిటని

అడ్డగుట్ట రహదారిపై నిర్మిస్తున్న అక్రమ నిర్మాణం



ప్రశ్నించారు. మంజరి నర్సింగ్ హోమ్ పక్కకు రహదారిపై భారీ అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఎందుకు సీజ్ చేయలేదని ప్రశ్నించారు. స్టే తీసుకురావడానికి సమయం ఇచ్చింది అధికారులే అని స్లాగులు వేసే సమయంలోనే అక్రమ నిర్మాణాన్ని అడ్డుకొని ఉంటే ఇంత భారీ అక్రమ నిర్మాణం జరిగి ఉండేది కాదని అయినా అధికారులు లంచాలు తీసుకున్నప్పుడు కచ్చితంగా వాళ్లకు సహకరించి మునిసిపల్ చట్టాన్ని అభాసుపాలు చేస్తున్నారని దానికి తోడు శాంతినగర్ లో, అడ్డగుట్ట రహదారిపై అక్రమ నిర్మాణం జరుగుతుంటే ఇప్పటివరకు ఎందుకు సీజ్ చేయలేదని ఈ సందర్భంగా మంత్రి వినోద్ అధికారులను ప్రశ్నించారు. సీతాఫలమండి, బౌద్ధ నగర్ డివిజన్లలో అక్రమ నిర్మాణాలు జోరుగా




శాంతినగర్ లోని పక్కింటి నెంబర్ 12-1-1369 అక్రమ నిర్మాణం

సాగుతుంటే అధికారులు మున్సిపల్ చట్టాన్ని అమలుపరుస్తున్నారో.? లేక అమ్ముకుంటున్నారో.? అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఉన్నత అధికారుల బాధ్యతారాహిత్యమే కిందిస్థాయి అధికారులు అవినీతికి మూలంగా మారిందని జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్, మున్సిపల్ చీఫ్ సెక్రెటరీ, తెలంగాణ చీఫ్ సెక్రటరీ స్పందించి అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు తీసుకుంటే ప్రభుత్వ చట్టాలకు విలువ ఉంటుందని ప్రజలు చట్టాలను గౌరవిస్తున్నారు కానీ అమలుపరచవలసిన అధికారులే గౌరవించడం లేదని దానిని అడ్డుపెట్టుకొని అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారన్న మంత్రి వినోద్ ఆరోపించారు.

### కోర్టు స్టే ఎప్పటికీ వెకెట్ కాదా.?

సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలను ప్రశ్నించడానికి ప్రతి ఒక్క పౌరునికి హక్కు ఉంటుంది. బాధితుడే ప్రశ్నించాలని ఎక్కడ లేదు. కోర్టులు కూడా అక్రమ నిర్మాణాలను ఎవరైనా ప్రశ్నించవచ్చని ఫిర్యాదు చేయవచ్చని అక్రమ నిర్మాణాల కేసులలో ఇంక్లూడ్ కావచ్చని గతంలో అనేకసార్లు పేర్కొన్న సంఘటనలు ఉన్నాయి. ఎందుకంటే అవినీతి అక్రమాలను ప్రశ్నించే వ్యక్తులు సమాజంలో చాలా తక్కువ మంది ఉండడంతో అవినీతి అక్రమాలు తీవ్రంగా పెరిగిపోతున్నాయి. కొంతమంది అధికారుల వద్దకు వెళ్లి ఫిర్యాదులు చేస్తే మీకేం సంబంధం, నీవేమన్నా బాధితునివా, నీ ఇంటి పక్కన జరుగుతోందా.? అంటూ ప్రశ్నించడం విస్మయాన్ని కలిగిస్తుంది. అవినీతి అక్రమాలకు ఎవరు పాల్పడిన ప్రశ్నించే హక్కు పౌరునిగా ప్రతి ఒక్కరికి ఉందన్న సంగతి అధికారులు మర్చిపోవడం ఏమిటని బాధితుడే ప్రశ్నిస్తే సమస్య తీరుస్తారా.? అలా ఎంతో మంది బాధ్యతలు ప్రశ్నించారు మరి ఎందుకు సమస్యలు తీర్చలేదో అధికారులకే తెలియాలని మంత్రి వినోద్ అన్నారు. కోర్టులో కూడా అధికారులు తప్పుడు సమాచారమిచ్చి కోర్టు స్టేలు తీసుకురావడం ఏమిటని కోర్టు స్టేలను వెకెట్ చేయడానికి పారావాఇస్ రిపోర్ట్ ఇవ్వకపోవడం దానితోపాటు మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్



సభ్యులు భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడడం ఇప్పటివరకు కనీసం కౌంటర్లు కూడా వేయని కేసులు ఉన్నాయంటే మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు ఎంత అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారో అర్థం చేసుకోవచ్చు దానికి టౌన్ ప్లానింగ్ అధికారులు కూడా పూర్తి సహాయ సహకారాలు అందిస్తున్నారు. దానితో మున్సిపల్ శాఖలో భారీగా అవినీతి అక్రమాలు చోటుచేసుకుని ప్రభుత్వ ఆదాయానికి గండికోడుతూ అధికారులు కోట్లకు పడగలెత్తుతున్నారు మరి దీనిపై ప్రభుత్వం ఎందుకు మౌనంగా ఉంటుందో అర్థం కాని పరిస్థితి.

లాలాపేట రహదారిపై నిర్మిస్తున్న భారీ అక్రమ నిర్మాణం




Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588